# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 3, జూన్ 2024 | 16 పేజీలు




## జిల్లా సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యం




కలెక్టర్ పమేలా సత్పతి

2లో..

# దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం

2 లో..




- పరిపాలనలో పారదర్శకతతోపాటు ప్రజల సమస్యలు నేరుగా చెప్పుకునేందుకు ప్రజావాణి నిర్వహణ
- 88.56లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- పేద కుటుంబాలకు రూ.7.68 కోట్లు సబ్సిడీతో 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్
- 96,500 కుటుంబాలకు రూ.500 /- గ్యాస్ సిలిండర్ సరఫరా
- 1,48,775 రైతుల ఖాతాలలో రూ.136.13 కోట్లు రైతు భరోసా నిధులు జమ
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త : సుదీర్ఘ పోరాట ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం నేడు దశాబ్ది కాలాన్ని పూర్తి చేసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పది సంవత్సరాలు పూర్తయ్యాయని, రాష్ట్రమంతటా దశాబ్ది వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాభినందనలు తెలిపారు.



2లో..

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు : జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పదేళ్ల ఉత్సవాలు...



2లో..

- జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ అనురాగ్ జయంతి
- అమరవీరుల స్థూపం వద్ద నివాళులు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా జరిగాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## వామ్మో.. చిరుతపులి

కోనరావుపేట,ప్రభాతవార్త: వరుసగా పశువుల పై చిరుతపులి దాడి చేయడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామ శివారుల అటవీ ప్రాంత సమీపంలో కట్టేసిన పశువుల పై చిరుత దాడులు చేయడంతో మృతి చెందుతున్నాయి. శివారులో ఉన్న పశువుల పాకలకు రైతులు వెళ్లాలంటే జంకుతున్నారు.



2లో..

- చిరుతదాడిలో లేగదూడ మృతి
- ధర్మారం అటవీ ప్రాంతంలో చిరుత సంచారం
- పక్షం రోజుల్లో రెండు సార్లు పశువులపై దాడి
- భయందోళనకు గురవుతున్న రైతులు
- అప్రమత్తంగా రైతులు

# దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం

**మొదటి పేజి తరువాయి..**

స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరవీరులందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ ఘనంగా నివాళి అర్పించారు. పరిపాలనలో పారదర్శకతతోపాటు ప్రజలకు జవాబుదారీగా ఉండే విధంగా ప్రజలు తమ సమస్యలు నేరుగా అధికారులకు చెప్పుకునే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కల్పించడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందని, జిల్లాలో ఇప్పటి వరకు 88.56లక్షల మంది మహళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారని అన్నారు. గృహ జ్యోతి పథకకం కింద జిల్లాలో అర్హులైన 1,10,346 పేద కుటుంబాలకు 7 కోట్ల 68లక్షల సబ్సిడీతో 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. 96,500 కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. 1,48,775 రైతుల ఖాతాలలో 136 కోట్ల 13లక్షల రైతు భరోసా నిధులు జమా చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసే దిశగా అవసరమైన ప్రణాళికలు



రూపొందిస్తున్నామని, ప్రత్యేకంగా పెద్దపల్లి జిల్లాలో ఉన్న రామగిరి ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్ లాల్, ఎసిపి జి.కృష్ణ, ఆర్‌డిఓ బి.గంగయ్య, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తహాశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.





## జిల్లా సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యం

### ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**కరీంనగర్,ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అందరి సహకారంతో ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.. ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరచడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. తెలంగాణ సాధించిన ఘనతను నలదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులకు నివాళులర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని తెలిపారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాగునీటి, విద్యుత్ సరఫరా, టాయిలెట్స్ నిర్మాణం, తదితర పనులు చేపట్టామని పేర్కొన్నారు. పాఠశాలల పున:ప్రారంభంలోపే పనులన్నింటినీ పూర్తిచేసి సర్వంగ సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జూన్ 3 నుంచి ప్రారంభం కానున్న బడిబాట కార్యక్రమం ద్వారా బడీడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలు చేర్పించేందుకు, నూటికి నూరు శాతం హాజరు పెంచడానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ఏడవ స్థానంలో నిలిచిందని, 96.65 ఉత్తీర్ణత శాతం ఫలితాలు సాధించామని తెలిపారు. గత సంవత్సరంలో పోలిస్తే జిల్లాలో 1.65శాతం ఉత్తీర్ణత పెరిగిందని వివరించారు. ఇంటర్మీడియట్ మొదటి సవంత్సరం ఫలితాల్లో ఐదవ స్థానం, సెకండ్ ఇయరన ఫలితాల్లో నాలుగో స్థానం సాధించామని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లో చదివే విద్యార్థులకకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నామని వివరించారు. వివిధ రకాల పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ సెంటర్ల ద్వారా ప్రత్యేక నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కింద వైద్య సదుపాయాన్ని రూ.10లక్షల వరకు ప్రభుత్వం పెంచిందని చెప్పారు. మే 31 నాటికి జిల్లాలో 5909 మంది చికిత్స పొందగా 9,258 వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఖర్చులతో నెట్వర్క్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించామని వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. సాధారణ ప్రసవాలు పెరిగేలా ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. ఈ సంవత్సరానికి గానూ ప్రభుత్వాసుపత్రుల్లో 89100 స్రవాలు జరిగాయని తెలిపారు. జిల్లాలో శిశు, మాతృ మరణాల నిష్పత్తి గణనీయంగా తగ్గిందని వివరించారు.. జిల్లాలో అంగన్వాడీలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తదెలిపారు. 777 అంగన్వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లోపు 57,075 మంది చిన్నారులు, 4211 మంది గర్భిణీలు, 4812 మందతి బాలింతలకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. అలాగే 31,507 మంది పిల్లలకు ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నామని వివరించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులు ఆర్థిక అభివృద్ధి చేందేలా నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు. ప్రతి పంట కాలానికి ఎకరానికి 5000 చొప్పున సర్కారు పెట్టుబడి సాయం అందిస్తున్నదని, జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో 2,03,096 మంది రైతులకు 182 కోట్ల 12 లక్షల ఐదువేలను పంట పెట్టుబడి సహాయంగా అందించామని వివరించారు. జిల్లాలో రైతులకు సరిపడా విత్తనాలు సరఫరా చేస్తున్నామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ బృందాలతో నిరంతరం తనిఖీలు చేయిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించేలా అత్యాధునిక పద్ధతులపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను అందరి సహకారంతో ప్రశాంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. మహిళల కోలాట నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కళాకారుల పాటలు ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కే.మహేశ్వర్, మేయర్ వై.సునీల్‌రావు, మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వామ్మో.. చిరుతపులి



**మొదటి పేజి తరువాయి..**

ఆదివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామశివారులో దూడ పై చిరుతపులి దాడి చేసి,చంపేసింది. తెల్లవారుజామున రైతు వెళ్లి చూసే సరికి దూడ మృతి చెంది ఉండడంతో వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. గ్రామానికి చెందిన దడిగే లక్ష్మినర్సు రైతు తన బర్రె,దూడను సమీపంలో సత్యనారాయణ పల్లె వద్ద ఉన్న తన పొలం వద్ద ఎప్పటిలాగే వాటిని కట్టెసి ఇంటికి వచ్చాడు. మరుసటి రోజు తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లి చూసే సరికి చిరుతదాడిలో దూడ మృతి చెందింది. కొద్ది రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన మల్లవేని శ్రీనివాస్‌కు చెందిన తన పొలం వద్ద అవు, లేగదూడ కట్టేశాడు. తెల్లవారు అక్కడికి వెళ్లెసరికి లేగదూడ చిరుత దాడిలో మృతి చెందడం చూసి భయాందోళనకు గురయ్యాడు. ఇలా గ్రామశివారులో కొద్ది రోజులుగా చిరుతపులి సంచరించడంతో పొలాల వైపు వెళ్లెందుకు రైతులు భయపడుతున్నారు. ఘటన విషయం తెలుసుకున్న వెంకటపూర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బాబురాజు తన సిబ్బందితో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తుందనీ, అటవీ ప్రాంతంలో తునికాకు, వంట చెరుకు కోసం ఎవరు వెళ్లవద్దనీ, అంతేకాకుండా పొలాల వద్దకు రాత్రి సమయాల్లో వెళ్లవద్దన్నారు. ఒక వేళ్లితే మాత్రం ఇద్దరు,ముగ్గురు కలిసి వెళ్లాలని అన్నారు. అటవీ ప్రాంతంలోకి మాత్రం ఎట్టి పరిస్థితిల్లో వెళ్లవద్దన్నారు. చిరుత దాడిలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరంగా అదుకునేలా తన వంతు కృషి చేస్తామన్నారు. కాగా ధర్మారం గ్రామం చుట్టు ప్రాంతంలోనే చిరుత సంచరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ఉద్యమకారులను సన్మానించిన ఎంపీపీ

**ఇల్లంతకుంట, జూన్ 2, ప్రభాతవార్త:**

ఇల్లంతకుంట మండలములోని వివిధ కార్యాలయములలో ఆదివారం రోజున రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆయా శాఖల అధిపతులు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని కాంగ్రెస్ బీజేపి తదితర పార్టీల కార్యాకర్తలు కూడా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వారి వారి కార్యాలయాలలో నిర్వహించారు. ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వి.వెంకటరమణారెడ్డి జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమలో ఆయనతోపాటు ఎంపీటీసీల ఒగ్గు నరసయ్య యాదవ్ తీగల పుష్పలత నాగయ్య ముత్యం రెడ్డి నాయిని స్రవంతి రమేష్ మాజీ ఎంపీపీ గుడిసి ఐలయ్య యాదవ్ తాజా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మార్వో కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఇల్లంతకుంట పాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి రాఘవరెడ్డి ఇల్లంతకుంట మండల బీజేపి ఉపాధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్ అనంతారం జిల్లా పరిషత్ పాఠశాలలో పీజీహెచ్‌ఎం సత్యనారాయణ తదితర కార్యాలయాలలో జెండా ఆవిష్కరణలు చేశారు. అనంతరం తీపి పదార్థాలు పంపిణీ చేశారు. జెండా ఆవిష్కరణల కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల వెంకటి డిసిసి ఉపాధ్యక్షుడు అనంతగిరి బాల పోచయ్య ఒగ్గు రమేష్ బీజేపి నాయకులు దేశెట్టి శ్రీనివాస్ మల్లేశం వజ్జపల్లి శ్రీకాంత్ బత్తిని స్వామి తదితరులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెంకటరమణారెడ్డి తెలంగాణ మలిదశ ఉద్యమ కారులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. వీరిలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ ఒరగంటి ఆనంద్ తెలంగాణ శ్రీనివాస్ చల్ల నారాయణ గొడుగు తిరుపతి సలీం కూనబోయిన లక్ష్మణ్ కడగండ్ల తిరుపతి ఎండి మోబిన్ ఎంద్ర చందన్ సారానారాయణ ఏనుగుల బుచ్చిరెడ్డి సావణ పెల్లి రాకేష్ బాలయ్య ఉన్నారు. ఉద్యమకారులను గుర్తించి సన్మానించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఫుడ్ కమిషన్ నెంబర్ వరగంటి ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు.



# సుష్మ స్వరాజ్ సేవలను విస్మరించిన ప్రభుత్వం

-- బిజెపి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:

సుష్మ స్వరాజ్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని ఆదివారం జమ్మికుంట పట్టణంలోని బిజెపి కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ లు మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది తెలంగాణ వాదులు అమరులు కావడం జరిగిందని, ఈ సందర్భంగా వారందరికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగిందని అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆనాడు టిఆర్ఎస్ పార్టీతో పాటు బిజెపి, ఇతర పార్టీలు సబ్బండ వర్గాల ప్రజలు తెలంగాణ కోసం తీవ్రంగా పోరాడని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో ఆలస్యం చేసిన కారణంగానే 1200 మంది తెలంగాణ వాదులు చనిపోయారని, దీనికి పూర్తి బాధ్యత సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీదేనని ఆరోపించారు. ఒక దశలో తెలంగాణ రాదనేటువంటి నిరాశ, నిస్సోహాలతో ఉన్న తెలంగాణ ప్రజలకు అండగా నేనుంటానని, ఆనాటి బిజెపి ప్రతిపక్ష నాయకురాలు స్వర్గీయ సుష్మాస్వరాజ్ పార్లమెంట్ వేదికగా తెలంగాణ ప్రజలు ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని, తెలంగాణ రాష్ట్ర



ఏర్పాటును చూడడం కోసం బ్రతికి ఉండాలని చెప్పి పార్లమెంట్ వేదికగా తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించడమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి అల్టిమేటం జారిచేస్తూ తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టండి బిజెపితో పాటు ఎన్‌డిఏ పక్షాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా మద్ధతిస్తామని చెప్పడం జరిగిందని, ఒకవేళ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టకపోతే రాబోయే బిజెపి ప్రభుత్వంలో ప్రవేశపెట్టే మొట్టమొదటి బిల్లు ప్రత్యేక తెలంగాణ బిల్లు ఉంటుందని అన్నారని గుర్తు చేశారు. వారు భౌతికంగా లేనప్పటికి వారు తెలంగాణ ఏర్పాటు కోసం చేసిన కృషి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సుష్మ స్వరాజ్ కి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. 2023 ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, కానీ సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల చేత చీత్కరించబడుతుందని తెలిపారు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాల్లో తెలంగాణ కోసం పోరాడిన బిజెపి పార్టీ నాయకులను ఆహ్వానించకపోవడం దుర్మార్గమని బిజెపి నాయకులు మండిపడ్డారు. ఆనాడు తెలంగాణకు వ్యతిరేకంగా పోరాడిన సిపిఎం పార్టీని ఉత్సవాలకు పిలిచి తెలంగాణ కొరకు పోరాడిన బిజెపి పార్టీని పిలవకపోవడంలో అంతర్యం ఏమిటో రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం సహకరించిన ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపిఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ లకు తెలంగాణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పాడు కానీ సుష్మస్వరాజ్ పేరు తీయకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇది పూర్తిగా తెలంగాణ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కైలాసకోటి గణేష్, దొంతుల రాజ్ కుమార్, మోతే స్వామి, ఇటికల స్వరూప, అప్పం మధు, తూడి రవి చంద్ర రెడ్డి, కొండ్లె నాగేష్, ఠాగూర్ రాకేష్, రావుల శ్రీనివాస్, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్, శనిగరపు రవి, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, ముకుంద సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, పోల్ వెంకటేష్, మైపాల్, యాంసాని సమ్మయ్య, వేముల జగన్, తాళ్ళపల్లి తిరుపతి, మాదాడి సమ్మిరెడ్డి, కేశ స్వరూప, కనుమల లక్ష్మి, సృజన, శ్రీచెట్టి ఉదయ భాస్కర్, గిట్ల మొగిళి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో తెలంగాణ ప్రదాత కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి ఆధ్వర్యంలో సోమవారం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న మాజీ సిఎం పరిపాలన తీరును విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేడు జరుగుతున్న ప్రజా పాలనలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు మహమ్మద్ సజ్జు, ఇల్లందకుంట



దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి. సలీం, కౌన్సిలర్ దిడ్డి రామ్, నాయకులు ముద్దమల్ల రవి, ఎండి. నయీం, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ,స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా షెడ్యూల్ కులాల శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ స్టడీ సర్కిల్‌లో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అమరవీరుల స్తూపానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఎస్సీ స్టడీ సర్కిల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా పలువురు విద్యార్థులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి దేవరాజ్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలంగా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని తెలిపారు.స్వరాష్ట్రం ఏర్పడడం వల్ల మన నీళ్లు,నిదులు,నియామకాలు మనకే దక్కుతున్నాయని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అన్ని రకాల పోటీ పరీక్షల్లో పాల్గొనాలని చూసించారు.రక్తదానం చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారిక ఉపయోగ పడుతుందని చెప్పారు.రక్తదానం చేసేవారు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ నరేష్,ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి మంచాల కృష్ణ,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్,రోటరీ క్లబ్ అధ్యక్షుడు చారి,రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు టివి సూర్యం,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మహిళ మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



వడదెబ్బతో మహిళ మృతి చెందిన సంఘటన గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామంలో జరిగింది.బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రాపల్లి గ్రామానికి చెందిన కోల శారద(40) శనివారం రోజున ఉదయం పొలంలో కంపలు ఏరి వేయడానికి వెళ్లి అస్వస్థతకు గురి అయి ఇంటికి వచ్చిన ఆమె జగిత్యాల ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరిశీలించిన డాక్టర్ కరీంనగర్ తీసుకువెళ్లాలని సూచించగా కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ జాతీయ జెండా ఆవిష్కరించగా,తాహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కృష్ణచైతన్య,స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. అలాగే వివిధ ప్రభుత్వం కార్యాలయంలో ఆయా శాఖలకు సంబందించిన అధికారులు జాతీయ జెండాను ఎగరేసి తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు నివాళులర్పించారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,జిల్లా నాయకులు ఉరుమట్ల లక్ష్మణ్, నీరటి మల్లేశం,మండల ఉపాద్యాక్షులు పుప్పల కొమురయ్య, తోకల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, ఎస్సీ సెల్ అద్యక్షులు దాసరి గణేష్,మాజీ సర్పంచులు లచ్చునాయక్, శంకర్‌గౌడ్, సీనియర్ నాయకులు సర్వానందం, శంకర్, వెంకటచారి, గంగరాజాం, గంగాధర్, ప్రశాంత్, సంజీవ్,నిజం, సాగర్, చంద్, జీవన్,రవి,అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కి సన్మానం

జమ్మికుంట, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నూతనంగా నియామకమైన జమ్మికుంటకు చెందిన మహామ్మద్ సజ్జద్ అలీ ని ఆదివారం మడిపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశిని కోటి, వొల్లాల రాజేష్, రామిడి భగవాన్ రెడ్డి, ఫయాజ్, తాళ్ళపల్లి అంజి గౌడ్, రామిడి సూర్య తేజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు ఎంతో మంది అమరులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఆనంద్‌కుమార్, మున్సిపల్ ఆధ్వర్యంలో చైర్మన్ అన్నం లావణ్యఅనీల్, తహశీల్దార్ కిషన్, పోలీసుస్టేషన్ సీఐ సురేష్‌బాబు, ఎస్సై కిరణ్‌కుమార్ ఎమ్మార్పీ ఎంఈఓ నరేశం, వెటర్నరీ కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ్‌రావులు జాతీయ పతకాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కార్యాలయ సిబ్బంది, వెటర్నరీ కళాశాల సిబ్బంది, బార్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....**

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు స్థానిక కొత్త బస్టాండ్ వద్ద పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్ జాతీయ



జెండా ఆవిష్కరించి, అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, ఎండి.అన్వర్, గుండోజి శ్రీనివాస్, లోకిని వెంకి, నాయకులు శీలం వేనుగోపాల్, ఎలిశెట్టి భూంరెడ్డి, కొంతం రాజం, నజ్జు, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, శ్రీరాముల అమరేందర్, మచ్చ కవిత, వసీం, రిజ్వాన్, గడేల విజయ్, ముబీన్‌పాషా, సొగ్రాబీ, జక్కుల ప్రసాద్, అక్బర్, భాస్కర్, వెంకటస్వామి, కృష్ణప్రసాద్, భాజన్న, రియాజ్, గంగాధర్, రషీద్, సేనాపతిరాజ్, రవి, అశోక్, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, అప్సర్, లక్ష్మణ్, హన్మంతు, షాహిద్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**సి.ప్రభాకర్ గ్రంథాలయంలో...**

పట్టణంలోని సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు కోసం ఏర్పాటు చేసుకున్న తెలంగాణ అన్యాయానికి, దోపిడి దారులకు అవినీతి నిలయంగా మారిందన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకుంటుంది ఉచిత పథకాలు కావని ఉద్యోగ అవకాశాలన్నారు. అనంతరం ఉద్యమకారులు తునికి రాఘవులు, పొడేటి పాల్, కోగిలకృష్ణలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాస భూమయ్య, చెన్న విశ్వనాథం, సుతారి రాములు, అల్లె నారాయణ, విజయ్, రాజన్న, అశోక్, ముక్రం, మౌళానా, దేవయ్యలు పాల్గొన్నారు.




## ఈదురు గాలులతో భారీ వర్షం

### పిడుగుపాటుకు గురైన తాటి చెట్టు

కోరుట్ల, ప్రభాతవార్త



గత నెల రోజుల నుండి భానుని ప్రతాపంతో ఎండవేడి, ఉక్కపోతతో విలవిలలాడిన పట్టణ ప్రజలు ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో భారీ వర్షం కురవడంతో కొంత ఉపశమనం పొందారు. పట్టణంలో సాయంత్రం ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఈదురుగాలులు వీయడంతో కారుమబ్బులు కమ్ముకొని పిడుగులతో భారీ వర్షం కురిసింది. పట్టణ శివారులోని మాదాపూర్ కాలనీలో ఒక తాటిచెట్టుకు పిడుగు వేయడంతో భారీ వర్షంతో సైతం తాటిచెట్టు భగభగమండింది. ఇది గమనించిన కాలనీ వాసులు వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిపిన కాంగ్రెస్ శ్రేణులు

మేడిపల్లి, ప్రభాతవార్త:



ఎన్నో పోరాటాలు, మరెన్నో ప్రాణత్యాగాలు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఒకటిగా సాధించిన విజయం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ రాష్ట్రం కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కొనసాగిస్తూ బంగారు తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మార్గం నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని గంగారెడ్డి, బీసీ సెల్ ముదాం వినోద్, ఎస్సీ సెల్ మ్యాదరి లాజర్, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, దాసరి శంకర్, ముస్కెం జలేందర్, కృష్ణ, కుంట నారాయణరెడ్డి, కొండ్ర గంగాధర్, బల్లం రాజేష్, బండారి రమేష్, మ్యాకల రాజు, మార్గం నవీన్, ప్రవీణ్, ఎన్ఎస్‌యూఐ రాజేష్, రాజేందర్, మాథిన్, సాయితేజ, జంగిలి స్వప్న, రామస్వామి, పవన్ కుమార్, హంజాద్, వి. నర్సయ్య, ఎండి నిజాం పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో మరుపురాని స్మృతులెన్నో

### ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎన్నో పోరాటాలు,త్యాగాలతో,సాకారమైన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ స్మృతులతో జగిత్యాల జిల్లా ప్రయాణం సాగిస్తుందని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంగడి బజార్ వద్ద కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహంకు ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్,జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి పూలమాల వేసి నివాళులర్పించారు.తెలంగాణ ఉద్యమంతో పాటు జిల్లా ఏర్పాటులోనూ ప్రజలు పోరాట పటిమను చూపారు.సాధించుకున్న జిల్లా అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్,కొలగాని ప్రేమలత,దాసరి లావణ్య,లలిత తదితరులున్నారు.

## రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని అయా గ్రామాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట నారాయణ, గ్రామ పంచాయతి కార్యాలయంలో కార్యదర్శులు ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అవరణలో చైర్మెన్లు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు జాతీయ జెండాను అవిష్కరించారు .ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ చీటీ స్వరూప వెంకట్రావ్,ఎంపీడీఓ రామకృష్ణ,కోఆప్షన్ సభ్యుడు ఖయ్యూం,ఎంపీటీసీ బొడ గంగాధర్,పీఏసీఎస్ చైర్మెన్లు సింగిరెడ్డి నర్సారెడ్డి,బండి భూమయ్య, చింతకుంట సాయిరెడ్డి,భూమరెడ్డి,జగన్‌మోహన్‌రావు,మాజీ సర్పంచులు, కార్యదర్శులు,మండల పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఎంపిక జాబితా విడుదల

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి,ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు ఎంపిక జాబితా విడుదల చేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేని రాజుకు మార్ తెలిపారు.పాఠశాల జాబితాను ప్రదర్శించడం జరిగిందని ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో ఈనెల 7వ తేది లోపు మోడల్ స్కూల్‌లో ప్రవేశం పొందాలని తెలిపారు.

## బ్రిలియంట్ స్కూల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



బ్రిలియంట్ స్కూల్ బ్రాంచ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.గొల్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రిలియంట్ స్కూల్ బ్రాంచ్‌ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించారు.చైర్మన్ సిరిపురం సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి,విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరేలా విద్యాబోధన చేయాలని ఆయన సూచించారు.ఆయన వెంట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,సీనియర్ నాయకులు తాండ్ర సురేందర్,భీమ సంతోష్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్లకు నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

కోనరావు పేట,ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన ఆది రెడ్డి ట్రాక్టర్‌తో పాటు మరో ట్రాక్టర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. బాధితుని కథనం ప్రకారం.. ఆది రెడ్డికి చెందిన ట్రాక్టర్‌తో పాటు కనగర్తి గ్రామానికి చెందిన వ్యక్తికి చెందిన ట్రాక్టర్లను పల్లిమక్త గ్రామంలోని ఆది రెడ్డి పశువుల పాకవద్ద నిలిపారు. ఆదివారం తెల్లవారుజామున ట్రాక్టర్లను పొలం దున్నేందుకు తీసుకవెళ్లుదామని పోయిన ఆది రెడ్డికి ట్రాక్టర్ కింద గడ్డివేసి నిప్పుపెట్టిన ఆనవాళ్ల చూసి అవక్కయ్యాడు. అయితే ట్రాక్టర్‌లో డీజిల్ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పినట్లు అయింది. తన పై కొందరు గిట్టని వారే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారనే అనుమానాన్ని ఆదిరెడ్డి వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైనా వారిని గుర్తించి, తనకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆదిరెడ్డి తెలిపాడు.

## మాజీ ఎమ్మెల్యే కోరుకంటికి తప్పిన ప్రమాదం

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు తృటిలో ప్రమాదం తప్పింది.హైదరాబాద్ నుంచి రాజీవ్ రహదారి మీదుగా మాజీ మంత్రి కొప్పుల ఆశ్వర్ వాహనంలో రామగుండం వెళ్తున్నారు. తిమ్మాపూర్ మండలం రేణికుంట వద్ద చందర్ వాహనాన్ని వెనుక నుంచి లారీ ఢీ కొట్టింది. కారులో ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో గన్‌మెన్లకు ప్రమాదం తప్పింది.

## బీర్‌పూర్ మండలం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు సిఎంవో ఆహ్వానం

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలానికి చెందిన తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమకారులైన చల్ల లక్ష్మణ్,మామిడిపల్లి ధనుంజయ్,ఘర్షకుర్తి రమేష్ ,చుంచు నరేంధర్‌కు రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనడానికి హైదరాబాద్ బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు.ఆనాడు తెలంగాణ స్వరాష్ట్రం సాధనలో తాము పడిన కష్టాల మరువలేనివని ఎన్నో కష్టాలు బరించి ఆరోజు తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్నామని, ఉద్యమకారులైన మాకు కాంగ్రెస్ ప్రభుత్వంలో నుండి ఆహ్వానం అందడంతో చాలా ఆనందంగా ఉందని తమ కష్టాన్ని గుర్తించి ఉద్యమకారులకు తగిన గౌరవం ఇస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## చెందోళిలో పోచమ్మ బోనాలు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



గొల్లపల్లి మండలం చందోళి గ్రామంలో పెరుక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు.గ్రామంలో పెరుక సంఘం సభ్యులు మహిళలంతా బోనాలను ఎత్తుకొని డప్పు చప్పుళ్ల పోతారాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అధ్యక్షులు అంకతి శంకరయ్య మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని పోచమ్మ తల్లిని వేడుకోన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు ఎంపిటిసి చింతం అశోక్,ఉత్సవ కమిటీ సభ్యులు చింతం రవి,గోళ్ల పోచయ్య, తిరుపతి, నాగరాజు,గోవిందుల వెంకయ్య,అంకతి సత్తయ్య,బెక్కం కృష్ణ, పెరిక సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మసర్తి రమేష్ జెండా ఆవిష్కరణ గావించి ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం వారి త్యాగాలు మరువలేనివి అని అమరవీరులను స్మరించుకున్నారు.అంతే కాకుండా బీర్‌పూర్ మండలం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో పాల్గొన్న ఉద్యమకారులైనటువంటి చల్ల లక్ష్మణ్,మామిడిపల్లి ధనుంజయ్,ఘర్షకుర్తి రమేష్,చుంచు నరేంధర్,తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానం అందడం అభినందించదగిన విషయం అని స్వరాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులు మా మండలం నుండి ఉండడం గర్వించదగిన విషయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో లచ్చాలు,ఎంపివో రామకృష్ణ రాజు,సూపరింటెంట్ రాజమౌళి,కార్యదర్శులు మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యమకారులకు టీఎన్జీవోల సన్మానం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



టిఎన్జీవోల జిల్లా శాఖ అధ్యక్షుడు భోగ శశిధర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు.ఆదివారం జిల్లా కేంద్రంలో టిఎన్జీవో జిల్లా భవన్ ముందు ఆ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ ఉత్సవాలు జరిపారు.భోగ శశిధర్ జెండా ఆవిష్కరించారు.అనంతరం జరిగిన వేడుకల్లో 1969 ఉద్యమకారుడు సకల జనుల సమ్మె కాలంలో జగిత్యా డివిజన్లో ఉద్యోగుల జెఎసి అధ్యక్షుడుగా ఉద్యోగులను ఉపాధ్యాయులను కార్మికులను పెన్షనర్లత ఐక్య ఉద్యమాలు చేసిన,పలు ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించి జైలు పాలయిన హరి అశోక్ కుమార్‌ను,ఉద్యమంలో పాల్గొన్న రాజగోపాల్‌చారి,తదితరులను టీం ఉద్యోగుల జెఎసి చైర్మన్ భోగ శశిధర్,కో చైర్మన్ రెవెన్యూ జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్‌లు పట్టు శాలువాలతో మెమోటోలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్,కార్యదర్శి నాగేందర్‌రెడ్డి,ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్,కార్యదర్శి చెలుకల కృష్ణ,పెన్షనర్ల జిల్లా కార్యదర్శి విజయ్,కోశాధికారి విష్వనాథం,ఉపాద్యాక్షుడు వి.ప్రకాష్‌రావు,టిఎన్జీవో నాయకులు రవిచంద్ర,షాహిద్ బాబా, రాజేశం, శైలజ,్ర శావణి, ఇంద్రజ, ఉద్యోగ,పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్ష్మిపూర్ పశువైద్య ఉపకేంద్రంలో జెండా ఆవిష్కరణ

*జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :*



పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆద్వర్యంలో జూన్ 2,2024 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామంలో ఆదివారం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ పశు వైద్య ఉపకేంద్రంలో జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి కందుకూరి రవిబాబు,గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజేష్, కారోబార్ తిరుపతి,గ్రామ పంచాయతీ సిబ్బంది ఆయుర్వేద వైద్యశాల ఫార్మసిస్ట్ అంగడి విజయకుమార్,హెల్త్ ఆశావర్కర్లు, రాజేశ్వరి, తరణిలతశ్రీ,ఎంఎల్ఎస్‌టి సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ పెన్షనర్స్,సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ల జిల్లా శాఖల ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఆయా సంఘాల జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో హరి అశోక్‌కుమార్ పతాకావిష్కరణ చేశారు.అనంతరం 12 మంది 1969 తెలంగాణ ఉద్యమకారులను జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కమార్,రెవెన్యూ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్,జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డిలు పట్టు శాలువాలు మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. అడప గంగారాం,కండ్లే గంగాధర్,కుంటాల కిషన్, దుబ్బేశం, పబ్బా శివానందం,సయ్యద్ యూసుఫ్,అల్లూరి బాపురెడ్డి, వెంకటేశ్వరరావు,ప్రేమ్ కుమార్,సాయగౌడ్‌లను సన్మానించారు.

## ఎన్నో పోరాటాల పలితమే తెలంగాణ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఎన్నో పోరాటాల ఫలితంగా సాదించుకున్న తెలంగాణకు పది వసంతాలు పూర్తి చేసుకొని అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 6 గార్యంటీ పథకాల అమలు అద్భుత విజయాలను సాదించుకున్నామని,పథకాల అమలులో జగిత్యాల మున్సిపల్ చైర్‌ఫర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ అన్నారు.ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి మున్సిపల్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ జరిపారు.దేశంలో మరే రాష్ట్రం అమలు చేయని ఎన్నో వినూత్న కార్యక్రమాలకు నాంది పలకడం ద్వారా తెలంగాణ రాష్ట్ర దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ పాలలను ప్రజలకు మరింత చేరువ చేయుటలో భాగంగా చేపట్టిన జిల్లా పునర్విభజనతో సత్పలితాలు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ పథకాల అమలులో జగిత్యాల స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.అద్భుత విజయాలకు శ్రీకారం చుట్టిన రాష్ట్రం కేవలం తెలంగాణ మాత్రమే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ,మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు,అదికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## చిన్ననాటి జ్ఞాపకాలు షార్ట్ ఫిల్మ్ ప్రారంభోత్సవం

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన మెండు హరీష్‌కుమార్ గాజర్ల రామచంద్రం ఆద్వర్యంలో చిన్న నాటి జ్ఞాపకాలు షార్ట్ ఫిల్మ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ హరీష్ మాట్లాడుతూ చిన్న నాటి జ్ఞాపకాలు చాలా మదురమైనవని ఎంత ఎదిగినా ఎంత వయస్సు వచ్చిన ప్రతి ఒక్కరి జీవితంలో మర్చిపోలేని మదుర జ్ఞాపకాలే చిన్ననాటి జ్ఞాపకాలు తెలిసి తెలియని వయస్సులో చేసిన చిలిపి పనులు ఆడిన ఆట,పాటలు కేరింతలు ఆనాటి కాలంలో సోపతుల ముచ్చట్లు ఈ తరానికి తెలియజేసి అందరి జీవితాలలో గడిచి పోయిన బాల్యాన్ని చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసేలా ఉంటుంది.మా షార్ట్ పిల్మ్ అని తెలిపారు.ఈకాలంలో పిల్లలు మొబైల్‌కు బానిసలుగా మారి ఎటివంటి ఆట పాటలు లేకుండా బాల్యంలో మదుర జ్ఞాపకాలు లేకుండా చేసుకుంటున్నారు.పిల్లలందరూ కూడా చిన్న నాటి మదుర జ్ఞాపకాలు ఎలా ఉంటాయో తెలియ చెప్పడమే చిన్న నాటి జ్ఞాపకాలు షార్ట్ ఫిల్మ్ ఉద్దేశం అని తెలియజేశారు.

## ఉస్మానియా ఉద్యమ కెరటం

**గర్శకుర్తి రమేష్**

**ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న తెలంగాణ ఉద్యమ కారుడు**

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం గ్రామానికి చెందిన గర్షకుర్తి రమేష్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం తెగించి కొట్టాడిన వారిలో ఒకరు.తెలంగాణ స్వరాష్ట్రం తమ కల అని ఆ కల నెరవేరిన రోజు ఆనందం చెప్పలేనిదని రమేష్ తెలియజేశారు.గత జ్ఞాపకాల్లోకి వెళుతూ రమేష్ మాట్లాడుతూ తమ ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకునే వయస్సులో తమ తోటి మిత్రులతో కలిసి స్వరాష్ట్ర సాధనలో ప్రతి ఉద్యమంలో పాల్గొని ఎన్నో లాటీ దెబ్బలు తిన్నమని మరెన్నో కేసులు అయినా బెదరకుండా తన వంతుగా స్వరాష్ట్ర సాధనలో పాల్గొనాలని ఆనాటి కాలంలో ఉద్యమంలో పాల్గొనే నా లాంటి విద్యార్థులపై ఆనాటి పాలకులు అక్రమ కేసులు పెట్టించి ఉద్యోగాలు పొందకుండా అనర్హులుగా అయ్యే విధంగా చేశారని,అయిన ఎవరికీ భయపడకుండా తెగించి కొట్లాడామని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని తెలిపారు.కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో ఉద్యమకారులకు సముచిత స్థానం కలిపిస్తారని ఆశిస్తున్నాం అని ఇప్పుడు ఏర్పడిన ప్రభుత్వం అయినా ఉద్యమకారులను గుర్తించి వారిపై ఉన్న కేసులను తొలగించి అండగా నిలబడాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమకారులకు ఉత్సవాల్లో పాల్గొనడానికి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు ప్రభుత్వం నుండి ఆహ్వానం అందించని వారితో పాటు తను కూడా పాల్గొని ఉద్యమకారుల సమస్యలు తీర్చాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా చేపట్టారు. వేడుకలకు ముఖ్య అతిథిగా ఏరియా జీఎం ఎల్వి.సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. జీఎం కార్యాలయంలో తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటాలకు నివాళి అర్పించారు. అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి మౌనం పాటించారు. కాలనీలోని షిర్కే బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహం వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. తదనంతరం కేక్ కట్ వేడుకలను ఘనంగా నిర్వహించి, సింగరేణి ఉద్యోగులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తుందని, అందరం కలిసికట్టుగా సమష్టిగా కృషి చేస్తూ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ రాష్ట్ర అభ్యున్నతిలో భాగస్వామ్యులం కావాలని అన్నారు. కార్యక్రమంలో జీఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, ఓసిపి ప్రాజెక్ట్ అధికారి, సిఎంఓఎఐ ఏరియా అధ్యక్షులు మధుసూదన్, ఎస్ఓటూజీఎం ఎన్.వెంకటేశ్వర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రావు, ఏరియా సేఫ్టీ అధికారి బచ్చ రవీందర్, డిజీఎం సివిల్ ధనుంజయ, డిజీఎం ఐఇ మురళీకృష్ణ, డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజీఎంలు ఎర్రన్న వెంకట రామచంద్ర, హరినారాయణ తదితరులున్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన మాజీ పోలీస్ హౌసింగ్‌బోర్డు చైర్మన్ కోలేటి



గోదావరిఖని, ప్రభాతవార్త.

మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన మాజీ పోలీస్ హౌసింగ్‌బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మాజీ సిఎం కెసిఆర్‌ను మాజీ పోలీస్ హౌసింగ్‌బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## యైటింక్లయిన్‌కాలనీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక యూనియన్లు, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా చేపట్టారు. టిబిజికెఎస్ ఆర్జీ 2 కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు ఐలి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు ముగించుకొని 11వ సంవత్సరానికి అడుగు పెడుతుందని, పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థ రూపు రేఖలను మారుస్తూ మిగతా రాష్ట్రాల కంటే అన్ని రంగాలలో ముందుండడమే కాకుండా ఆదర్శంగా నిలవడం గర్వకారణమని, ఇందుకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి ఎంతో ఉందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన తీరును ప్రజలు అర్థం చేసుకున్నారని, రానున్న స్థానిక, మున్సిపల్ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్జీ 3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, ప్రభాకర్ రెడ్డి, అనిల్ రెడ్డి, హమీద్, మామిడి తిరుపతి, చంద్రయ్య, రవీందర్, మురళీ, ఉమామహేశ్వర్, పోశం, నరేష్, శంకర్ నాయకులు తదితరులున్నారు.

## సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బ్లాక్ వన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదరబోయిన రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సోనియా గాంధీచిత్ర పటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కేక్‌ను కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ ప్రజలు సుమారు ఆరు దశాబ్దాల కల నెరవేరిన రోజు అని, తెలంగాణ పోరాట యోధులను అమరవీరులనుస్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాంకాళి స్వామి, సుతారి లక్ష్మణ్‌బాబు, ఎండి.ముస్తాఫా, తాళ్లపల్లి యుగేంధర్, గడ్డం శేఖర్, ఐఎన్‌టియుసి నాయకులు సదానందం, వికాస్, టైసన్ శ్రీను, పుట్ట రమేష్, మంథని వెంకటేష్, గట్ల రమేష్, నజీముద్దీన్, కార్పొరేటర్ గంగా శ్రీనివాస్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, సుతారి లక్ష్మణ్‌బాబు, గడ్డం శేఖర్, కారం వినయ్, తాళ్ళపల్లి నారాయణ, వెంకట రమణ, పంజా శ్రీను, సిహెచ్.చంద్రమౌళి, వీరబోయిన రవి యాదవ్, అక్కిం శ్యాంసుందర్, ఆచారి తదితరులున్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



రుద్రంగి, జూన్ 2, ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంతో మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గంగం స్వరూపారాణి, పలు గ్రామాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నాయకులు, ప్రభుత్వ అధికారులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో నాయకులతో కలిసి ఎంపీపీ గంగం స్వరూపరాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యఓఉలు దేగావతన తిరుపతి, రుద్రంగి గ్రామ పంచాయతీ ఎదుట స్పెషల్ ఆఫీసర్ నాటరాజ్, ఇందిరాచౌక్‌లో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, కోఆప్షన్ సభ్యులు జమీల బేగం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాయ్యాల కమలాకర్, నాయిని రాజేశం, తహశీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ నటరాజ్, నాయకులు గంగం మహేష్, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, మంచె రాజేశం, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేష్, గడ్డం శ్రీనివాస్ లక్కాకుల రమేషన, గొల్లెం నర్సింగ్, కొడగంటి శ్యామ్, పూదరి శ్రీనివాస్, ఉప్పులూటి గణేస్, బోయిని చంద్రయ్య, సింగారపు గంగారెడ్డి, నరేష్, మోహన్ పెద్దులు, మనిదీప్లతో పాటు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధ సద్గురు నారాయణ గోశాల నుండి మడకకు ఆవులు

ఓదెల, ప్రభాత వార్త:

సమర్ధ సద్గురు నారాయణ గోశాల జియాగూడ హైదరాబాద్ వారి ద్వారా పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని మడక గ్రామ రైతులకు రెండు జతల ఎడ్లు, 14 ఆవులు గోశాల వారు అందజేశారు. మడక గ్రామంలో ఆవుల ముత్తయ్య మాట్లాడుతూ... పశు సంరక్షణలో భాగంగా సమర్ధ సద్గురు నారాయణ గోశాల అధిపతి ప్రభు మహారాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతూ మడక గ్రామంలో రైతులు పశు సంరక్షణ కొరకు అదే విధంగా వరిగడ్డిని కాలబెట్టకుండా నివారించడం కోసం కాలుష్య నివారణలో భాగంగా రైతులకు ఆవులను ఇప్పించగలరని కోరడంతో గోశాల ప్రతినిధి ప్రభు మహరాజు పశు సంరక్షణ కింద పశువులను పెంచుకోవడం కోసం గ్రామంలోని 16 మంది రైతులకు పత్రాలు అందజేసుకుంటూ రెండు జతల ఎద్దులు, 14 ఆవులను గోశాల సంరక్షన్నార్ధం అందజేశారు. మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య, మాజీ వార్డు సభ్యులు గోశిక రాజేశం, గోశాల యాజమాన్యం వారికి రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గోశాల నుండి లబ్ధి పొందిన రైతులు కొంద్ర మధునయ్య, గోశిక స్వామి, గోశిక చంద్రయ్య, గోశిక శ్రీనివాస్, గోశిక పద్మయ్య, గోశిక కుమార్, మ్యాకల నర్సయ్య, మ్యాకల పోచయ్య, చౌదరి రమేష్, ఎడ్ల రవీందర్ రెడ్డి, రాయనవేని కుమార్, తూడి శ్రీనివాస్, నూనె రాజు, నల్లగోని నరేందర్, నారం శ్రీనివాస్, గోశిక కరుణాకర్, రైతులకు ఆవులను ఇప్పించుటకు కృషి చేసిన మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్యకు, గోశిక రాజేశంకు, గోశాల అధిపతి ప్రభు మహరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి ఆర్జీ I ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం జీఎం ఆఫీస్‌లో జీఎం చింతల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు లక్ష్మి శ్రీనివాస్‌జెండాను ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం తెలంగాణ రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ జీఎం ఆఫీస్ నుంచి చౌరస్తా వరకు వివిధ ఒగ్గు,



డోలు, నృత్య కళాకారుల విన్యాసాలు భవానీ పోతరాజుల ర్యాలీ, మహిళల డప్పు చప్పుళ్ల, బోనాలు, విద్యార్థులు, అధికారులు, యూనియన్ నాయకులు, సేవా సభ్యులచే వివిధ సంప్రదాయ ప్రధాన వేడుకలు నిర్వహించారు అనంతరం చౌరస్తాలో మానవ హారంగా నిలబడి కళాకారుల నృత్య వినాస్యాలతో హోరెత్తించారు. జీఎం ఆఫీస్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి జీఎం, అధికారులు, యూనియన్ నాయకులు ఘన నివాళి అర్పించారు. సుదీర్ఘ కాల పోరాటం ఫలితం ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రం అని, ఇది అమరవీరుల త్యాగ ఫలితమని, బంగారు తెలంగాణ సాధనలో మనవంతు కర్తవ్యంగా నిర్దేశించి ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఎజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, సిఎంఓఎఐ కార్యదర్శి కోలా మల్లేష్, క్రాంతి, ఎఎస్ఓ బైద్య, ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, పిఓ చంద్రశేకర్, అధికారులు బానోతు సైదులు, పర్సనల్ మెనేజర్ కిరణ్‌బాబు, అధికారులు, డివైసిఓంఓ కిరణ్ రాజ్, వరప్రసాద్, వెంకట రమణ, ఆంజనేయులు తదితరులున్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**కల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జెండా ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. లక్షలాది ప్రజల ఆకాంక్ష ఉద్యమకారుల పోరాట ఫలితం తెలంగాణ సాధించడంలో ముఖ్య పాత్ర పోషించి ఎందరో అమరవీరుల త్యాగమూర్తులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అలాగే మండల పరిషత్ ఆవరణలో ఉన్న జయశంకర్ విగ్రహానికి మండల అధ్యక్షుడు నూనెటి సంపత్‌యాదవ్ పూలమాలవేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అమరేందర్ రాజు, తహసీల్దార్ జహీద్ పాషా, ఏపీఎం కనకయ్య, నాయకులు, జడ్పిటిసి వంగలకు తిరుపతిరెడ్డి, ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, రవి, సదానందం, గూడెపు జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ



**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో ఆదివారం రోజున తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదే గ్రామానికి చెందిన గొల్ల రామమ్మ ఇటీవల మరణించిగా ఆ నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం కొలుముల ఫౌండేషన్ సభ్యులు కొమ్ము రాజేశం వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు నల్లాల కనుకరాజు, పెద్దిరెడ్డి కృష్ణరెడ్డి, ఆడిచెర్ల రాజేశం, జక్కానీ మల్లేశం, సీపెల్లి అంజయ్య, సీపెల్లి అశోక్, సీపెల్లి సూర్యనారాయణ, కొమ్ము రాజయ్య, బొడిగె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఎలిగేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు జాతీయ జెండాను ఎగురవేసి అమరులకు నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అమరవీరుల త్యాగ ఫలితంతో తెలంగాణ ఏర్పడ్డది అన్నారు. అన్ని పార్టీల నాయకులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో భాస్కరరావు, ఎంపీవో అనిల్‌రెడ్డి, ఏవో ఉమాపతి, పశువైద్యాధికారి ఝాన్సీ, విద్యుత్ ఏఈ సంపత్, వైద్యాధికారి నిస్సి క్రిస్టినా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్, ఏపిఎం సుధాకర్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో దొంగల బీభత్సం

**కల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఉన్న రైతు వేదిక భవనం శనివారం రాత్రి తాళం పగలగొట్టి దుండగులు భవనంలో ఉన్న 6 కుర్చీలను విరగొట్టారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల ఏఈఓ శ్రీనివాస్ రెడ్డి జెండా ఎగరవేయాలని ఉదయం వెళ్లగా సంఘటనను చూసిపై అధికారులకు తెలిపి అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
తంగళ్ళపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పడగల మానస జెండాను ఆవిష్కరించారు మండల ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని కృషి చేసిన కెసిఆర్, కెటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వైస్ ఎంపిపి జంగిటిల ఎజయ్య, ఎంపిడిఓ జోగం రాజు, ప్యాక్స్ వైస్ చైర్మన్ రమణా రెడ్డి, తదితరులున్నారు.

## నేడు వీర్నపల్లిలో మెడికల్ క్యాంప్

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో నేడు ఉదయం 8గంటల నుంచి వీర్నపల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వీర్నపల్లి పోలీసుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మెడికల్ క్యాంప్‌లో ఆర్థో పెడిక్, గైనకాలజీ, ఆప్తమాలజీ, డెంటల్ సమస్యలతోపాటు జనరల్ సర్జన్, కార్డియాలజీ, ఇతర సంబంధిత వ్యాధులకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉంటారని, వీర్నపల్లి మండల, పరిసర గ్రామ ప్రాంతాల ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెడికల్ క్యాంప్‌కు వచ్చే వారికి ఉచితంగా రవాణా సదుపాయం కల్పించబడుతుందని సిఐ తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**
ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982-83 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థినీ, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు 41 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థులు జయశ్రీ చెల్డ్ వెల్ఫేర్ చేర్ పర్సన్‌గా పని చేస్తున్నారు. కృష్ణహరి తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాల హెచ్‌ఎంగా పని చేస్తున్నారు. దుమాల గ్రామానికి చెందిన మాద రాము వరద వెల్లి జడ్పిహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా పని చేస్తున్నారు. పూర్వ విద్యార్థులు దుమాల గ్రామానికి చెందిన బద్దిపడిగే సత్తిరెడ్డి, రాజం గోపాల్ కృష్ణ యాదవ్, దుబ్బ పుష్పలత, గొల్లపల్లికి చెందిన గన్నగోపాల్ రెడ్డి, మర్రి సత్యనారాయణ రెడ్డి, మద్దిమల్ల రాజయ్య, కుమ్మరి రాములు, వివిధ కారణాలతో మృతి చెందాడు. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం గుర్తింపు పొందిన పూర్వ విద్యార్థులు మెమోంటోలను అందుకున్నారు. 5 సంవత్సరాలకోసారి ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోనున్నట్లు తెలిపారు. శ్రీగాధ అశోక్ తన కుమారుడిపేరిట ప్రతి సంవత్సరం పదవ తరగతిలో ఫస్ట్‌ర్యాంక్‌కు 5016 రూపాయలు, సెకండ్ ర్యాంక్ విద్యార్థికి 2016 రూపాయల షీల్డ్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలోరాధా కృష్ణ, బండారి బాల్ రెడ్డి, శ్రీగాధ అశోక్, రాం, సురేష్, లక్ష్మారెడ్డి, గుండాడి రాంరెడ్డి, తీగల రాజేష్ గౌడ్, సర్వయ్యగారి ఇంద్రసేనారెడ్డి, బచ్చు ఆంజనేయులు, రాపల్లి దేవాంతం, దుమాల శంకర్, దేవదాస్, దాస్ తదితరులున్నారు., అనంతరం పూర్వ విద్యార్థులందరూ భోజనం విందు చేసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీవైష్ణవి బుక్‌స్టాల్ ఎదురుగా కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ వైపు వెళ్తున్న కారును వెనుక వైపు నుంచి ద్విచక్ర వాహనంపై అతి వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. అతని పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అతన్ని స్థానిక ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక యూనియన్లు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను చేపట్టారు. ముస్తాబాద్ తోపాటు అన్ని గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు జాతీయ జెండా ఆవిష్కరించి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజా గౌడ్, విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళి అర్పిస్తూ, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

**సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట**

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ తల్లి సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. తెలంగాణ ఇచ్చినా సందర్భంగా సోనియా గాంధీ చిత్ర పఠానికి పాలాభిషేకం చేసి, ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది. సోనియా గాంధీ చేసిన సేవలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరువద్దని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కోరపు సంపత్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఫకీర మహ్మద్, కొప్పుల శ్రవణ్, చిదురు శ్రీనివాస్, పొట్యాల బీరయ్య, చింతమల రాములు, చిదురు అంజయ్య, మానుమండ్ల వేణు, నెరురవాట్ల రాజు, గుంటి అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు



**కల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త**
మండలంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడుగా జనవేన సదయ్య మాట్లాడుతూ తెలంగాణ అందించిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణ సాధించడంలో ఎందరో మహనీయులు తమ కోల్పోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో తుల మనోహర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్‌రెడ్డి, చదువు రామచం ద్రారెడ్డి, రమేష్, జిన్న రామచంద్ర రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జూలపల్లి,ప్రభాతవార్త :**



అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. జూలపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జాతీయ జెండాను ఎగురవేసి, అమరులకు నివాళులర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అమరవీరుల త్యాగ ఫలితంతో తెలంగాణ ఏర్పడింది అని అన్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అమరగాని మమత ప్రదీప్, మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింగ్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల మహేష్, కో ఆప్షన్ సభ్యులు లాల్ మహమ్మద్, సంకెళ్ల లక్ష్మీ నరసయ్య, బండి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విరిగిన.. స్తంభాలు







**కోనరావుపేట, ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన ఆకాల వర్షానికి, ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు నేలమట్టామయ్యాయి. పడిపోయిన విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేసేందుకు సెస్ అధికారులు ముందుకు రాకపోవడంతో రైతులకు శాపంగా మారింది. కొద్ది రోజుల్లోనే ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో పంట పొలాల్లో పడిపోయిన విద్యుత్ స్తంభాలు తొలగించకపోతే, పంట సాగుకు రైతులు సిద్ధం చేయలేకపోతారు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి, విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రబీ సీజన్‌లో రైతులు ఆశించినంతగా పంటలు దిగుబడులు సాధించలేకపోయారు. పెట్టిన పెట్టుబడులు మీదపడే పరిస్థితి నెలకొంది. ఈ సీజన్‌లోనైనా పంటలు సాగు సకాలంలో పూర్తి చేసి, అధిక పంటలు దిగుబడులు సాధించేందుకు రైతులు సమయాత్తం అవుతున్నారు. కానీ పక్షం రోజుల క్రితం వర్షాలకు, గాలులకు కూలిపోయిన స్తంభాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసేందుకు సెస్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోనరావుపేట మండలం వెంకట్రావుపేట, మామిడిపల్లి, నిజామాబాద్, కొండాపూర్, మల్కపేట, చాందనగర్ గ్రామాల్లో పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఇప్పటికే విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న రైతాంగం, పంట పొలాల్లో స్తంభాలు విరిగిపడడంతో పూర్తిగా పొలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలుమార్లు సెస్ అధికారుల దృష్టికి స్తంభాల మరమ్మతులు చేపట్టాలని రైతులు విన్నివించుకున్న పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. సెస్ అధికారులు బిల్లులు వసూల్ చేసే దాని పై ఉన్న శ్రద్ధ, పొలాల్లో విరిగిపోయిన స్తంభాలకు మరమ్మతులు చేయాలనే ఆలోచన లేదంటున్నారు. ప్రతి యేటా వానకాలం సమీపిస్తే చాలు, ఎదో ఒక చోటు విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో భారీ వర్షాలను సైతం తట్టుకోని స్తంభాలు ఇప్పటికి నిలిచి ఉన్నాయి. కానీ కాంట్రాక్టర్ కక్కుర్తి, అధికారుల నిర్లక్ష్యంతో నాసిరకం స్తంభాలను తయారు చేయడంతో, చిన్నపాటి గాలులకు స్తంభాలు మూడు ముక్కలు అవుతున్నాయి. స్తంభాల తయారీ పై సెస్ ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే, నాణ్యమైనా స్తంభాల తయారు అవుతాయని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే కేరళకు నైతురి రుతుపవనాలు చేరుకోవడంతో మరో వారం రోజులు వర్షాలు కురిస్తాయని వాతావరణ శాఖ వెల్లడించడంతో రైతుల్లో ఆందోళన ప్రారంభమైంది. ఎందుకంటే పంట పొలాల్లో విద్యుత్ తీగలతో కూడిన స్తంభాలు విరిగిపడడం, వానలు పడితే పంట పొలాల్లోకి వెళ్లలేని పరిస్థితి ఉంటుందనీ రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, విరిగిపోయిన స్తంభాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసి, ఎప్పటిలాగే పంట పొలాలకు విద్యుత్ సరఫరా చేసేలా పునరుద్ధరణ పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## పది రోజులు గడుస్తున్న మురికి కాలువ చెత్త తీస్తలేరు



**రాయికల్, ప్రభాతవార్త:**

రామాజీపేట గ్రామంలోని 5,6 వార్డులు అయిన ఎస్సీ కాలనీలో గత నెల 23వ తేదీన గ్రామ పంచాయితీ సిబ్బంది మురికి కాలువ తీశారు. కానీ ఇప్పటి వరకు మురికి కాలువ నుండి తీసిన చెత్తను మాత్రం ఎవరూ పట్టించుకోవట్లేదు. దీంతో కాలనీ వాసులు ఇబ్బందికి గురి అవుతున్నారు. పంచాయితీ సిబ్బంది అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఇకనైన అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుచున్నారు.

**డంపింగ్ యార్డు ఉన్న సద్వినియోగం శూన్యం**

గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో డంపింగ్ యార్డు నిర్మించి ఉన్న కానీ ఊర్లో ఉన్న చెత్త అంతా ఎస్సీ కాలనీ వద్ద గల నీళ్ళ ట్యాంక్ దగ్గర పోస్తున్నారు. దీంతో వర్షాకాలం కాలనీ అంత కంపు వాసనలతో దోమలతో విష జ్వరాల భారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికే గత సంవత్సరంలో డెంగ్యూ జ్వరం వల్ల అభం శుభం తెలియని చిన్నారులు మృతి చెందారు అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపైన ఉన్నతాధికారులు స్పందించి కాలనీ వద్ద చెత్త పారవేయకుండ చర్యలు చేపట్టాలని తమని రోగాల బారీ నుండి కాపాడగలరని ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్ర అవతరణ వేడుకలకు జిల్లా నుంచి 94మంది హాజరు

### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరయ్యేందుకు జిల్లా నుంచి 19 మంది అమరవీరుల కుటుంబ సభ్యులు, 75 మంది తెలంగాణ ఉద్యమకారులు హాజరయ్యారని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రవీందర్ తెలిపారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమకారులు పెద్దపల్లి నుంచి హైదరాబాద్‌కు ఆదివారం ఉదయం బయలు దేరి వెళ్లారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్‌మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని 5 కార్లలో 19 మంది అమరవీరుల కుటుంబ సభ్యులు, ఒక బస్‌లో 51 మంది ఉద్యమకారులు, నాలుగు ఇతర వాహనాల్లో మరో 24 మంది ఉద్యమకారులు హైదరాబాద్ సభకు దేరి వెళ్లడం జరిగిందని తెలిపారు. తెలంగాణ అమరవీరులకుటుంబ సభ్యులకు, ఉద్యమకారులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతోపాటు హైదరాబాద్‌లోని సభకు హాజరై, ఇరిగి మళ్లీ జిల్లా కేంద్రానికి చేరుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఓదెల మల్లన్న ఆలయంలో భక్తుల సందడి



**ఓదెల, ప్రభాత వార్త:**

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం జాతర దినం కావడంతో భక్తులు ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చి భక్తులు శ్రీ మల్లిఖార్జున స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు శివసత్తుల పూనకాలతో ఆలయానికి చేరుకోని స్వామివారి దర్శనం చేసుకోని స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, పట్నాలు, బోనాలు, పుట్టు వెంటుక్రలు, కోడేను కట్టుట మొదలగు మొక్కులు చెల్లించుకోని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామిని దేవుడని భక్తులు అంటారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ ఈవో బి. సదయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, ఆలయ అధికారులు, సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట**

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పోలీస్ వందనం స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటితో పదేండ్లు నిండాయి. రాష్ట్ర మంతటా దశాబ్ది వేడుకలను వైభవంగా జరుపుకుంటున్నాను. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో ఆసువులు బాసిన అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు. ఎందరెందరో అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుంది. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలుపంచుకున్న చిన్నా పెద్దలందరికీ పేరుపేరునా నమస్కారాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తిని నాటి ఉద్యమ తీరును అమరుల త్యాగాలను ఒకసారి మనం గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంఆ తెలంగాణను ఏర్పరచాలని మొదలైన ఉద్యమం 1969లో మొదలై, దాదాపు 60 సంవత్సరాలుగా కొనసాగి, జూన్ 2,2014న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడింది. తెలంగాణ ఉద్యమంలో అమరుల త్యాగం వెలకట్టలేనిది. ఈ కార్యక్రమంలో భాగంగా 1,22,000 పిల్లల యూనిఫాం కుట్టించే పనులను ఎస్‌ఎచ్‌జి మహిళలకు అందజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగింది. అన్ని పాఠశాలల్లో అమ్మఆదర్శ పాఠశాలల కమిటీఉ ఏర్పాటు చేయడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద జిల్లాలో 591 పాఠశాలల్లో 43.45 కోట్లతో విద్యుత్ సరఫరా, త్రాగునీరు, చిన్న, పెద్ద మరమత్తులు, టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ రైతులు దేశానిక ఆదర్శంగా ఉండాలనే లక్ష్యంతో రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం ఆర్థికంగా బలపరుస్తూ రైతుల సమస్యలను పరిష్కరించడానికి రైతు వేదికల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు నేరుగా రాష్ట్ర అధికారులతో, వ్యవసాయ నిపుణులతో మాట్లాడే అవకాశం కల్పించడం జరుగుతుంది. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు యువతకు ఉపాది, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి జిల్లాలో అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. శాంతి భద్రతలకు కృషి చేస్తున్న గౌరవ జిల్లా న్యాయమూర్తులకు, జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాంగానికి నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. జగిత్యాల జిల్లా ప్రజలకు రాష్ట్ర సాధనలో భాగస్వామ్యమైన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, యువత, మహిళలు, వివిధ వర్గాల వారికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను విచ్చేసినవారికి కృతజ్ఞతలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బరంపూర్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అదనపు కలెక్టర్లు రాంబాబు దివాకరన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రాజన్నను దర్శించుకున్న సికింద్రబాద్ గణేష్ టెంపుల్ ఈవో

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సికింద్రబాద్ గణేష్ టెంపుల్ ఈవో వినోద్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వనం అందించారు. ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ లడ్డూ ప్రసాదం అందజేశారు. వీరి వెంట ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, సిసి ఎడ్ల శివ సాయి పాల్గొన్నారు.



# పక్కాగా కౌంటింగ్ ఏర్పాట్లు చేపట్టండి

## స్ట్రాంగ్ రూమ్‌లు కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన

## ఎన్నికల అబ్జర్వర్ నజ్మా

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ఈనెల 4వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లను అన్ని పక్కాగా చేపట్టాలని కౌంటింగ్ అబ్జర్వర్ జీ.నజ్మా అధికారులను ఆదేశించారు. ఆదివారం కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను అబ్జర్వర్ అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌తో కలిసి పరిశీలించారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లపై అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కౌంటింగ్ ప్రశాంతంగా సాగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముందే ప్లాన్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫలితాల ప్రకటనలో ఎలాంటి జాప్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు కే.మహేశ్వర్, రమేష్‌బాబు, రామ్మూర్తి, రమేష్ పాల్గొన్నారు.





## శాతవాహన విశ్వవిద్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: శాతవాహన విశ్వ విద్యాలయంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విశ్వావిద్యాలయ ఇంచార్జ్ ఉపకులపతి కే.సురేంద్రమోహన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. విశ్వావిద్యాలయ అభివృద్ధి కొరకు అందరు సమిష్టిగా కృషి చేయాలని, విద్యార్థులను యువపరిశ్రమ విత్తేలుగా ఎదగానివ్వాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కొరకు సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.వీ ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రసాద్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగప్రసాద్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గాడ్స్ వద్ద పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, కమీషనరేట్ పరిపాలన కార్యాలయం(సీపీఓ) వద్ద అడిషనల్ డిసిపి(పరిపాలన, శాంతిభద్రతలు) ఎ.లక్ష్మీనారాయణలు జాతీయ పతాకాలను ఎగురవేశారు. అనంతరం గౌరవ వందనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనరేట్‌లోని పోలీసు ఉన్నతాధికారులతో పాటు మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ మద్దతులోనే తెలంగాణ సిద్ధించింది

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు కొనసాగిన పోరాటంలో ఎంతోమంది ఆత్మ బలిదానం చేసు కున్నారని, దశాబ్దాల పాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ రాష్ట్ర ఏర్పాటు విషయంలో నాన్చుడు ధోరణి అవలం బించిందని, దాదాపు 1200 మంది బలిదానం అయితే తప్ప రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ ముందడుగు వేయలేదని, రాష్ట్రం జరిగిన బలిదానాల పాపం కాంగ్రెస్ దేనని, బీజేపీ మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బీజేపీ శ్రేణులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించి, ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు బాస సత్యనారాయణ రావు, మేకల ప్రభాకర్ యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ, దండు కొమురయ్య, ములుగూరు సమ్మిరెడ్డి, కన్న కృష్ణ, కటకం లోకేష్, దుబ్బాల శీను, పుప్పాల రఘు, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో ఆదివారం సంబరంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అల్ఫోర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై వేదికమీద ఏర్పాటు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, తెలంగాణ తల్లికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ధీటుగా అన్ని రంగాలలో ముందజలో ఉండడమే కాకుండా శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందని, అందుకు కారణం అధికారులు, ప్రజల సమన్వయం అని, చాలా ఆదర్శప్రాయంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కళాశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## ఆర్విన్‌ట్రీ-భగవతి పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ ఆర్విన్‌ట్రీ-భగవతి పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు గ్రూపులుగా ఏర్పడి తెలంగాణకు సంబంధించిన చరిత్ర అమలవుతున్న పథకాలు, తెలంగాణ దేవాలయాలు, సంస్కృతి సంప్రదాయాలు మొదలగు విషయాలపై చక్కని వివరణలతో కార్యక్రమం అధ్యంతం ఎన్నో విషయాలతో కొనసాగింది.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా అన్ని పారమిత పాఠశాలలో పతాక ఆవిష్కరణ చేశారు. ఉపాధ్యాయులు తెలంగాణ గొప్పతనాన్ని చాటే పాటలను పాడి తెలంగాణ చరిత్ర, గొప్పతనాన్ని తెలియజేసే సందేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, రశ్మిత, ప్రసూన, వినోద్ రావు, వియుఎం ప్రసాద్, టిఎస్‌వి రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బస్‌స్టేషన్ ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఎస్.సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్ కె.సత్యనారాయణ, డిప్యూటీ రిజనల్ మేనేజర్ ఎస్.భూపతి రెడ్డి, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ స్వప్న కుమారి తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్-1, కరీంనగర్ -2 డిపోలలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో డిపో మేనేజర్లు ఎల్.మల్లేశం, వి.మల్లయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి సంబంధిత డిపో సూపర్వైజర్లు, సిబ్బంది హాజరయ్యారు.



## తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి**



పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరువలేనివని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అమరవీరుల త్యాగ్యాలను స్మరించుకుంటూ, తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ మెనేజర్ శివ ప్రసాద్, నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

## రాఘవాపూర్ ఒగ్గు, డోలు కళాకారులను అభినందించిన గవర్నర్



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన కుంట సదయ్య ఒగ్గు, డోలు బృందానికి సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ ఆధ్వర్యంలో జూన్ 1న చెన్నై రాజభవన్‌లో నిర్వహించిన కల్చరల్ కార్యక్రమంలో హాజరై తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి హాజరై తిలకించారు. అనంతరం ఒగ్గు, డోలు కళాబృందాన్ని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందించారు. ప్రదర్శనకు వెళ్లిన వారిలో కుంట రాజ్‌కుమార్, కుంట రమేష్, జంగిలి పోచాలు, ఈరు రమేష్, ఎలాబోయిన మనోహర్‌తోపాటు పలువురు ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి, ప్రభావార్త.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్ ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతో మంది అమరుల ప్రాణ త్యాగాల అనంతరం సబ్బండ వర్గాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షిస్తూ పెద్దపల్లి ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్స శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్, ఓబిసి మండల అధ్యక్షులు పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, రాజేందర్, పిట్ట వినయ్, సోడా బాబు, పిట్టల భాస్కర్, వంశీ, మధూకర్, మోడీ సతీష్, కుమార్, గాదశి సతీష్, పూదరి రమేష్, పోలు రాజు, మహేష్, సంజీవ్ తదితరులున్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శంకరపట్నం, ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ హజరై మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కలను నిజం చేసిన నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, యూపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి ఉప్పుగల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య, నాయకులు కల్లపల్లి రాజయ్య, కీసర సంపత్, చెరుకు వెంకటేశం, జనగాం శ్రీనివాస్, దుర్గాపు తిరుపతి, జనగాం శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేయడం మరిచిన అధికారులు



శంకరపట్నం, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రం సాధించి 10 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో అధికారిక వేడుకలు మరిచిన వైనం శంకరపట్నం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం....

శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలోని ఎస్ఆర్ఎస్పి డిస్ట్రిబ్యూటర్ కమిటి కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఎగురవేయడం మరిచారు. ఈ సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని సంబంధిత అధికారిని వివరణ కోరగా గత రెండు, మూడు సంవత్సరాల నుంచి జాతీయ జెండాను ఎగురవేయాలని బదులు ఇచ్చారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆవతరణ వేడుకలు...

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

సిరిసిల్ల బ్యూరో, జూన్ 02, ప్రభాతవార్త :





తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతియుత వాతవరణం ఉన్నపుడే సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని ఎస్పీ కోరారు. అనంతరం విధి నిర్వహణలో బాగంగా ఉత్తమ సేవా పథకాలను సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీలు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, సర్వర్, ఆర్ఐలు యాదగిరి, రమేష్, సిఐలు రఘుపతి, శ్రీనివాస్, వీరప్రతాప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల చరిత్ర పుస్తకం ఆవిష్కరణ



ఓదెల, ప్రభాత వార్త:

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఓదెల మండలం హరిపురం గ్రామ నివాసి గుండేటి ఐలయ్య యాదవ్ జిల్లా ఉద్యమకారులతో కలిసి వెళ్ళిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల అనంతరం చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ ఉద్యమ నాయకుడు అద్దంకి దయాకర్, జైజై తెలంగాణ రచయిత అందె శ్రీ, టియుఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ తో కలిసి పెద్దపల్లి జిల్లా ఉద్యమకారుల చరిత్ర పై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమం గురించి ఆలోచించాలని మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, దెబ్బెడ చంద్రకళ, మంథని డివిజన్ ఇంచార్జీ గోగుల రాజిరెడ్డి, జనగామ రవి, సదయ్య, సంటి నర్సమ్మ, తెలంగాణ జన సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రవీందర్, పోసాని శ్రీనివాస్ యాదవ్, మంద భాస్కర్, కన్నూరు అంజి, జీవన్ రాజు, సురేందర్, గుడిసె గట్టయ్య, రేండ్ల మల్లిఖార్జున్, తిరుపతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా ఫ్లెక్సికి పాలాభిషేకం



వీణవంక, ప్రభాత వార్త:

తెలంగాణ ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకోని ఆదివారం వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి, మాజీ ప్రధాని ఫ్లెక్సికి కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పిసిసి సభ్యుడు కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హుస్సేన్ లు మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న మాజీ సిఎం పరిపాలన తీరును విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేడు జరుగుతున్న ప్రజా పాలనలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాడి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నాళ్ళ ఐలయ్య, వడ్డెపల్లి కొమురయ్య, పంజాల సతీష్, రాచపల్లి సంపత్, మ్యాక వీరయ్య, కట్కూరు ఉపేందర్ రెడ్డి, మిర్యాల సమ్మిరెడ్డి, నాగిడి రాంరెడ్డి, చేపూరు రాజు, కుమార్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, అనిల్ రెడ్డి, సంపత్, సదయ్య, తిరుపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



శంకరపట్నం, ప్రభాత వార్త:

మండలంలోని తాడికల్, కొత్తగట్టు, గద్దపాక, అంబాల్‌పూర్, కేశవపట్నం, కరీంపేటతో పాటు వివిధ పంచాయతీ కార్యాలయాల్లో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ అనుపమ రావు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామన్న అనుపమ రావు, కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తాజా, మాజీ, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది

## రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సమాజంలో శాంతి యుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందని, తెలంగాణ అభివృద్ధిలో పోలీసు శాఖ అన్ని స్థాయిలలో భాగస్వామ్యమవుతూ శాంతి భద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం కమిషనరేట్ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను సిపి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపి పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల ప్రజలకు, కార్యాలయ అధికారులకు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ సందర్భంగా అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలని పోలీసులకు సిపి సూచించారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమరుల త్యాగధనుల ఫలితం ఈ ఆవిర్భావ దినోత్సవం అని, వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలని, వారి త్యాగ ఫలం ద్వారా మనం రోజు ఎంతో స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్ట ప్రకార నీతి, నిజాయితీతో పారదర్శకతతో ధనిక, పేద తేడా లేకుండా ప్రజలందరినీ సమానంగా చూసి, పని చేసి, ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించినప్పుడే ప్రజల మన్ననలు పొందగలమని తెలిపారు. పోలీసు వ్యవస్థగా పేరు పొందినదని తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకొని, చట్ట పరిధిలో పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందే విధంగా పని చేయాలని అన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచి ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి రమేష్, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి జాడి నరసింహులు, ప్రతాప్, సురేందర్, ఎఓ అశోక్ కుమార్, సిఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, సూపరింటెండెంట్‌లు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, సిపిఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఎఆర్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి సెక్రటరీ కాల్వ లింగస్వామి, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు ఎండి.ముస్తాఫా, గడ్ల రమేష్, కొలిపాక సుజాత మల్లయ్య, యుగంధర్, దీటి బాలరాజ్, అడ్డాల రామస్వామి, బాలరాజ్‌కుమార్, దాతు శ్రీనివాస్, నజీముద్దీన్, గుంపుల తిరుపతి, దూళికట్ట సతీష్, యాకుబ్, అనుమత సత్యనారాయణ, కీర్తి నాగరాజు, మారెంగుల రమేష్, పీక అరుణ్, మీసాల సతీష్,





రఘుపతి, ఆడేపు రవి, దశరథం, బాబు మియా, దాసరి విజయ్ తదితరులున్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ డాక్టర్ బంగి అనిల కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళి అర్పిస్తూ ఒక నిమిషం మౌనం పాటించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేని, కన్నూరి సతీష్ కుమార్, కొలిపాక సుజాత మల్లయ్య, అడ్డాల స్వరూప రామస్వామి, బాలరాజ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, సెక్రటరీ రాజు, ఎఇలు మునీందర్, చంద్రమౌళి, ఎసిపి శ్రీనివాస రావు, సూపరిండెంటెండ్ మనోహర్, ఆర్ఐ శంకర్ రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ తదితరులున్నారు. టిబిజికెఎస్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని యూనియన్ కేంద్ర కార్యాలయం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ఆర్జీ 1 ఇన్‌ఛార్జి వడ్డెపల్లి శంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసు రామ్మూర్తి, దూట శేషగిరి, చెల్పూరి సతీస్, వాసర్ల జోసెఫ్, పోలాడి శ్రీనివాస రావు, ఎం.రాజేశం, రొడ్డ సంపత్, పులిపాక శంకర్, కొండ్ర అంజయ్య, సాయిచరణ్ తదితరులున్నారు.

స్థానిక అదనపు జిల్లా న్యాయస్థానంలో అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాస రావు, మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజూల జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ దుర్వ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల తౌటం సతీస్, జవ్వాజి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ నాయకులు ఉన్నారు. స్థానిక భాస్కర్ రావు భవన్‌లో సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగర కార్యదర్శి కె.కనకరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కె.స్వామితోకలిసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మార్కపురి సూర్య, మడికొండ ఓదెమ్మ, ఇనుముల రాజమౌళి, టి.రమేష్ కుమార్, శనిగరపు చంద్రశేఖర్, ఎర్రల రాజయ్య, ఎంఎ.గౌస్, పడాల కనకరాజు, జగన్, ఈశ్వర్ తదితరులున్నారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆవిర్భా దినోత్సవ వేడుకలను స్థానిక ప్రధాన చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రంమలో ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ.నరేష్, డివిజన్ నాయకులు ఎం.దుర్గయ్య, టౌన్ నాయకులు ఎం.కొమురయ్య, ఎన్‌సి బాబు, పెరక మొండయ్య, తిప్పని రాంకీ, ఎడ్ల రవి కుమార్, సదానందం, ఎఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు జి.రాములు తదితరులున్నారు. తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కిమటీ చారిటబుల్ ట్రస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన





సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ చైర్మన్ నాతరి రాయమల్లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు గ్రహిత, సీనియర్ కార్మిక నాయకులు దేవా వెంకటేశం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు జాతీయ జెండా ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు కందుకూరి రాజారత్నం, మద్దెల దినేష్, ఎఐటియుసి నగర గౌరవ అధ్యక్షులు ఎంఎ.గౌస్, తొడుపునూరి రమేష్ కుమార్, జూల మోహన్, రొంటాల లింగయ్య, నూకల మొండి, రాజు, వెంకన్న, మహేష్, శ్రీధర్ తదితరులున్నారు.

## నిర్వహణ కర్తలకు శాలువాతో సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

విశ్వకర్మ వీధిలో 35 రోజుల నుంచి స్వర్ణకార సంఘ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్విరామంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం, చలివేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పాల్గొని నిర్వహణ కర్తలను సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జక్కుల నరహరి, పిడుగు కృష్ణ, వీరేశం, అందె రాజ్‌కుమార్, స్వర్ణకార సేవా సమితి సభ్యులు కట్ట సురేష్ భవానీ, ఇనుగుర్తి శ్రీనివాస్, పెందోట వేణు, మునిగంటి శంకర్,



పెద్దపల్లి రామస్వామి, ప్రవీణ్, తిరుపతి, రోహిత్ కుమార్, బట్టి వినోద్, రమేష్, ఆంజనేయులు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిఫ్ కోర్టులో పెద్దపల్లి జూనియర్ జడ్జి సుల్తానాబాద్ ఇన్‌ఛార్జి రాణి, పోలీస్ స్టేషన్‌లో సిఐ సుబ్బారెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి బాలాజీ రావు, మున్సిపల్ కార్యాలయం ముందు చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వేణు మాధవ్, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రమాదేవి జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి, పలువురు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరవీరులు అయ్యారని, వారి త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పడిందని అన్నారు.

## ఐఎన్‌టియుసి నేతల పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.

జిడికె 11వ గనిలో రిలే బి సెకండ్ షిఫ్ట్‌లో సిఎం వన్‌లో సిఎం కట్టర్ పడటంతో గాయపడ్డ జనరల్ మజ్దూర్ కార్మికుడు రియాజ్‌ను ఐఎన్‌టియుసి ఐఎన్‌టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహ రెడ్డి, యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు కె.సదానందం ఆదివారం పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## కాంట్రాక్టు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి




గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్, సూపర్ వైజర్‌లపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ.గౌస్ డిమాండ్ చేశారు. గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఆర్టీసీ కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదనపు జీతం పేరుతో ఆకర్మికుల వద్ద నుంచి 1800 నుంచి 2400 వరకు వసూలు చేస్తున్న డబ్బులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులపై వేధింపులకు గురి చేస్తున్న సూపర్ వైజర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలని, కొత్త వారిని తీసుకోవద్దని అన్నారు. డిపో మెనేజర్‌కు ఏదైనా సమస్య చెప్పుకుందామని వెళ్తే వారిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విధుల్లో కాంట్రాక్టు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్, సూపర్ వైజర్‌లపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో కాంట్రాక్టు కార్మికులు రాజు, శివ, భాస్కర్, లక్ష్మి, పద్మ తదితరులున్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హైదరాబాద్ తరలివెళ్లిన ఉద్యమకారులు

## సౌకర్యాలు కల్పించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

## ఆనందం వ్యక్తం చేసిన ఉద్యమ నేతలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జగిత్యాల జిల్లా నుండి ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబీకులు అదిక సంఖ్యలో తరలివెల్లారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సమయస్ఫూర్తితో స్పందించి జిల్లాలోని ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబీకులను గుర్తించి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. వారికి తగిన ఏర్పాట్లు వసతులు కల్పించారు. జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజక వర్గాలకు వేర్వేరుగా బస్సులను, కార్లను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఖర్చులతోనే రవాణా సౌకర్యం కల్పించారు. అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్, పరిపాలనాధికారి పుప్పాల హన్మంతరావు, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను ,రవాణా విషయాలను సందానకర్తల ద్వారా తెలుసుకుంటూ ఎలాంటి లోటు పాట్లు జరుగకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రతి బస్సులో సందాన కర్తలను, సహాయకులను, ఆరోగ్య శాఖ సిబ్బందిని నియమించి సేవలు అందించారు. ఉద్యమ కారులకు, అమరవీరుల కుటుంబాలకు అల్పాహారం, భోజన సౌకర్యాలు, త్రాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లాలోని ప్రముఖ ఉద్యమకారులు సి హెచ్.వి. ప్రభాకర్‌రావు, చుక్క గంగారెడ్డి, సిరిసిల్ల రాజేంధర్‌శర్మ, కంతి మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాలతో పాటు పట్టణాల, గ్రామాల నుండి సుమారు రెండు వందల మందికిపైగా ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబీకులను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ



వేడుకలను తరలించారు. కొందరు ఉద్యమకారులు వారంతట వారే ప్రత్యేక వాహనాలను ఏర్పాట చేసుకోని హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలివెళ్లారు. ధర్మపురిలోని తహశీల్దార్ కార్యాలయం నుండి జగిత్యాలలోని ఆర్డీవో కార్యాలయం నుండి, మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయాల నుండి ఆదివారం ఉదయత్ పూర్వం 3 గంటలకు వాహనాల్లో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబీకులు హైదరాబాద్ తరలివెళ్లారు.

**ఆనందం వ్యక్తం చేసిన ఉద్యమ నేతలు....**

ఆరు దశాబ్దాల పాటు జరిగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం అనంతరం ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల పాలన తర్వాత నూతన ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానం రావడం



ఆనందంగా ఉందని ఉద్యమ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను గుర్తించి వేడుకలకు ఆహ్వానం పలికిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గానికి, ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్‌కు, ఇతర అధికారులకు, సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులకు ఇచ్చిన ఇదే గుర్తింపును ఎప్పటికీ కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉద్యమ ఆకాంక్షలను, అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, ధర్మపురి, జగిత్యాల నియోజకవర్గాలతోపాటు వివిధ మండలాల నుండి, పట్టణాల నుండి సుమారు 200 మందికిపైగా ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబీకులు హైదరాబాద్ తరలివెళ్లినట్లు వారు వివరించారు.

# ఉపాధ్యాయురాలి మృతి పట్ల ఇల్లంతకుంటలో విషాద ఛాయలు

## – ఆమె జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్న పూర్వ విద్యార్థులు

*ఇల్లంతకుంట, జూన్ 2, ప్రభాతవార్త:*

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వంతడుపుల గ్రామానికి చెందిన బుర్ర సత్తవ్వ (అంగవైకల్యురాలు) ప్రధానోపాధ్యాయురాలు మృతి పట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతిని వెలిబుస్తున్నారు. ప్రధానోపాధ్యాయురాలు సత్తవ్వ ఆదివారం రోజున ఉదయం తను పనిచేస్తున్న శాత్రాచుపల్లి పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేసి తిరిగి వచ్చే క్రమంలో వెలిశాల క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మరణించింది. ఈ సంఘటన పట్ల ఇల్లంతకుంట మండలంలోని ఆమె స్వగ్రామం వంతడుపులలో విషాద చాయలు అలుముకున్నాయి. ఆమె ఉపాధ్యాయ వృత్తిలోకి 2000 డీఎస్సీలో హిందీ పండిట్ గ్రేడ్ వన్‌గా సెలెక్ట్ కాబడి మండలంలోని గాలి పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియామకమయ్యారు. గాలి పెల్లిలో లాంగ్ స్టాండింగ్‌గా పనిచేసిన అనంతరం 2009 బదలీలలో ఇల్లంతకుంట జిల్లా పరిషత్ పాఠశాలకు బదిలీపై వచ్చారు. ఇక్కడ 2013 వరకు పనిచేసి బదిలీలలో కరీంనగర్ దగ్గర వెలిచాలకు బదిలీ అయ్యారు కాగా 2023లో పిజిహెచ్‌ఎంగా పదోన్నతి పొంది షాత్రాజుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌కి



నియమింపబడ్డారు. గాలిపెల్లి ఇల్లంతకుంట పాఠశాలలలో ఆమె పనిచేసిన కాలంలో చదువుకున్న విద్యార్థులు ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. అదేవిధంగా ఆమెతో పని చేసిన ఉపాధ్యాయ సిబ్బంది రాష్ట్ర ఎస్‌టియు ఉపాధ్యక్షుడు దయానంద్ పీజీహెచ్‌ఎం భూక్య బన్నాజీ సారా మల్లేశం సిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరికృష్ణ రెడ్డి తూముకుంట నరేందర్ రెడ్డి కట్ట వామన్ రెడ్డి తదితరులు ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. కాగా పక్షం రోజుల క్రితమే గాలిపెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 2001 ఎస్‌ఎస్సీ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయగా ఉపాధ్యాయురాలు సత్తవ్వ హాజరై ప్రసంగించారని ఆమె మాటలను విన్న అప్పటి విద్యార్థులు గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టారు.

# ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు

*ఇల్లంతకుంట, జూన్ 2, ప్రభాతవార్త:*





ఇల్లంతకుంట మండల కేంద్రంలో ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం రోజున ఇల్లంతకుంట జూనియర్ కళాశాల వద్ద కరెంటు పోల్‌ను ఢీకొని ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ సంఘటనలో కోటేషు (20) వసంత్ (28) అను ఇద్దరికీ కుడి ఎడమ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. వీరిద్దరూ బీహార్‌కు చెందిన కూలీలు అంటున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఊరూరా వాడ వాడల తెలంగాణ ఆవిర్బవ దినోత్సవం వేడుకలు..

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తిమ్మాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వాడ వాడల ఘనంగా నిర్వహించారు. మండలంలోని మహాత్మానగర్ లో గల మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆద్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి జెండా ఎగురవేశారు. పోలంపల్లి లో కాంగ్రెస్ గ్రామ శాఖ అద్యక్షుడు గుంటి మల్లేశం ఆద్వర్యంలో, మన్నెంపల్లిలో పొన్నం అనిల్ గౌడ్ ఆద్వర్యంలో జెండా ఎగురవేసి అనంతరం స్వీట్లు సంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఎస్ ఎల్ గౌడ్, కరీంనగర్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి తదితరులు హజరైయ్యారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలకు తెలంగాణ ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజల కల నెరవేరిన రోజు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఇటుకల రాజు, ప్రధాన కార్యదర్శి కలికోట కాళీ చరణ్, మంచికట్ల ప్రసాద్, ఎస్సీ మోర్చ అధ్యక్షులు ప్రశాంత్, సురేష్, బోయ రాజు, ఓబిసి మోర్చ అధ్యక్షుడు చర్లపల్లిరవి, బలగం భాస్కర్, మహేష్ తదితరులున్నారు.

# శ్రీకాంతచారికి ఘన నివాళి

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



మలిదశ ఉద్యమంలో అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళలర్పించారు. తెలంగాణ రాష్ట్రం అవతరించి పది సంవత్సరాలు పూర్తి చేసుకొని రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి విగ్రహానికి గొల్లపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీకాంతచారి విగ్రహానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళుర్పించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీకోటి భూమయ్య, మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు బలభక్తుల కిషన్ విశ్వబ్రాహ్మణ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వివిధ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి తడక రాణి శ్రీకాంత్, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ శోభారాణి, పోలీస్ స్టేషన్‌లో సిఐ హరికృష్ణ జెండా ఆవిష్కరణ చేసి దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించి జాతీయ గీతం ఆలపించారు. అదే విధంగా మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు, హస్పటల్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్, అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల కవాతు స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పోరాటంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరులను స్మరించి జోహార్లు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాబు, ఎస్ఐ వీరభద్రరావు, ఆర్ఐ శ్రీనివాస్, జడ్‌పిటిసి కళ్యాణ లక్ష్మణ్ రావు తో పాటు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక మండలంలో గ్రామ గ్రామాన జాతీయ జెండా రెపరెపలు

వీణవంక, ప్రభాత వార్త:



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకోని దశాబ్ది వేడుకలలో భాగంగా ఆదివారం గ్రామ గ్రామాన జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మణ్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, విండో కార్యాలయంలో చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తోట తిరుపతి, విద్యాధికారి కార్యాలయంలో విద్యాధికారి విడపు శ్రీనివాస్, గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి తో పాటు వివిధ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు వకుళభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా తెలంగాణ అభివృద్ధి నోచుకోలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన ఉందని, తెలంగాణ అమరవీరుల ఆశయాలను సాధిద్దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు రెండు రాజు, బిసి సెల్ అధ్యక్షులు వంగ మల్లేశం, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు చిలుక ప్రభాకర్, ఎదురుగట్ల కరుణాకర్, రోమాల ప్రవీణ్, పాలకుర్తి పరశురాములు, ఏడెపల్లి అనిల్, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మహనీయుల ఫొటోలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయంపై ఇన్‌ఛార్జి ఈఓ రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరికిషన్, ఆలయ ఉద్యోగులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నందీశ్వర కాంప్లెక్స్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన రాజన్న ఆలయ ఈవో రామకృష్ణ



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో రామకృష్ణ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నందీశ్వర కాంప్లెక్స్‌ను ఆదివారం ఆకస్మికంగా తనికీ చేశారు. భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వీరి వెంట ఈఈ రాజేష్, ఏఈవోలు సంకపెల్లి హరికిషన్, జయకుమారి, ఏఈలు రామకిషన్ రావు, నాగరాజు, పర్యవేక్షకులు హరిహరనాథ్, నాగుల మహేష్, కూరగాయల శ్రీనివాస్, ఎడ్ల శివ సాయి ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరవీరుల చిత్ర పటాలకు నివాళి అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ విద్యార్థుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

## సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు బాలసాని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం సాధించుకోని 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది విద్యార్థులు బలిదానాలు చేసుకుంటే చూసి తట్టుకోలేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో అత్యంత కీలక పాత్ర పోషించి అమరవీరుల ప్రాణత్యాగాలు చూసి చలించి పోయిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి రామచందర్, ఇంద్రసేన, మాజీ ఉప సర్పంచ్ నల్లారి సురేష్, పరుశురాములు, శివ కుమార్, శ్రీకాంత్, మొగిలిచర్ల శీను, ముత్యాలు, దాసి శంకరయ్య, మెండు నర్సయ్య, మాజీ ఎంపిటిసి అంకూస్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహన్యాస పూర్వక ఏకాదశ ఉద్రాభిషేకం




శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామంలోని బ్రహ్మ విద్య ఆశ్రమంలో ఆదివారం శ్రీ సత్య సాయి బాబా సేవ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయిబాబా సేవ సంస్థ జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి మాట్లాడుతూ... ఈ సత్యసాయి బాబా వేడుకలను గత 2020 డిసెంబర్ నుండి అక్టోబర్ 2025 వరకు 100 మహన్యాస రుద్రాభిషేకం నిర్వహించుటకు సంకల్పించినారని కేశవపట్నంలో 85వ రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు తణుకు ఓంకారం, అధ్యక్షుడు తణుకు ప్రభాకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆదిరెడ్డి మాట్లాడుతూ... నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షనే కాకుండా అస్థిత్వపు ఆత్మ గౌరవ పోరాటం, ఈ తెలంగాణ అమరవీరుల పోరాట ఫలితంగా సుష్మా స్వరాజ్ వంటి ఎందరో మహనీయుల బలిదానంతో 60 ఏండ్ల కలను జయించి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పెద్ది మల్లారెడ్డి, ఏనగంటి శ్రీనివాస్, దొమ్మటి రాజమల్లు, తిప్పని సమ్మయ్య, అప్పని కొమురయ్య, పంజాల సది, వెంకటేష్, పోతరవేన శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్, కంకల సంతోష్, కూచనపల్లి రాకేష్, దాసరపు అశోక్ తో పాటు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

మంథని – ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంథనిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హనుమ నాయక్, ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పోలీసుస్టేషన్‌లో సిఐ వెంకటేశ్వర్లు, బస్‌డిపోలో డిఎం జాతీయ జెండావిష్కరణ చేశారు. అదేవిధ:గా కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, బిఆర్ఎస్ జెండా వద్ద పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, జాతీయ జెండా విష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగం మరువలేనిది

### తెలంగాణ తల్లిగా సోనియమ్మకు కీర్తి దక్కుతుంది

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్



మంథని – ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తొలివిడుత, మలివిడుత ఉద్యమంలో అనేకమంది చేసిన ప్రాణత్యాగం మరువలేనిదని వారి త్యాగాలను గుర్తించిన ఆనాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న కాంగ్రెస్ జెండా వద్ద ఆయన జాతాయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలోని మంత్రిగా ఉన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ చూపారని ఉమ్మడి పాలకుల కుట్రలను తిప్పికొట్టి అసెంబ్లీలో తెలంగాణ బిల్లును ఆమోదింప చేసిన ఘనత శ్రీధర్‌బాబుకు దక్కుతుందన్నారు. ప్రతే ్యక తెలంగాణ ఏర్పాటులో ఆం ధ్రలో కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసినను సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. ఈ సందర్బంగా సోనియా గాంధీ మంథని నియోజకవర్గం ప్రజల పక్షాన మంత్రి శ్రీధర్‌బాబు పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా తెలంగాణ ఉద్యమకారులు ఆజీంఖాన్, నూకల బానయ్య, డిగంబర్, ఒడ్నాల శ్రీనివాస్, ఆలీంఖాన్, తోకల మల్లేశ్‌లను కాంగ్రెస్ పార్టీ పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంథని సత్యం, శ్రీరంభట్ల సంతోషిణి, లైశెట్టి రజితతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## తాటిచెట్టు విరిగి పడి కూలిన భవనం



మంథని – ప్రభాతవార్త

మంథని మండలంలో ఆదివారం సాయంత్రం గాలీవాన భీభత్సనికి మండలంలోని ఉప్పట్ల గ్రామంలో తాటిచెట్టు ఆర్‌సిసి భవనంపై కూలిపోవటంతో భవనం నేలమట్టమైంది. ఆసమయంలో ఇ ంట్లో ఎవరూ లేకపోవటంతో పెద్దప్రమాదం తప్పింది. ఉప్పట్ల గ్రామంలోని బిరుదు సత్తయ్యకు చెందిన భవనంపైన గాలివానకు పక్కనే ఉన్న బారీ తాటిచెట్టు ఒక్కసారిగి విరిగి పడటంతో ప్రమాదం జరిగింది. తనకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఆర్జీ-3 ఏరియాల్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని సింగరేణి సంస్థ రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా ఉదయం జీఎం కార్యాలయంలో ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు జాతీయ పతాకావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి జీఎం కార్యాలయం నుండి స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం వరకు నిర్వహించిన తెలంగాణ రన్‌లో సింగరేణి అధికారులు,ఉద్యోగులు,సేవా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ ధూంధాం పాటలతో జానపద గీతాలపై నృత్య ప్రదర్శన చేసి అందరిని ఆకట్టుకున్నారు.అనంతరం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద పూలతో నివాళులు అర్పించారు.అంతేకాకుండా సాయంత్రం క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి సభా కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు,ఏపిఏ జీఎం కె వెంకటేశ్వర్లు ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.కేక్ కట్ చేసి అందరికి పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణ లోనే ముఖ్య భూమిక పోషిస్తుందని.విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడం జరుగుతుందని,తెలంగాణ




రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాలలో సింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధి సాధించిందని,రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి సంస్థ ఎంతో ముందుకు వెళ్తుందని ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ వచ్చిందని అన్నారు.అందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.గత సంవత్సరం కోల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన వివిధ ఆటలో పోటీలలో గెలుపొంది పథకాలు సాధించిన ఉద్యోగులను సన్మానించారు.అనంతరం స్థానిక కళాకారులు తెలంగాణ జానపద గీతాలను ఆలపించారు. అంతేకాకుండా సింగరేణి ఉద్యోగులు,స్థానిక కళాకారులు,వివిధ పాఠశాలల విద్యార్థులు తెలంగాణ జానపద గీతాలపై నృత్యాలను ప్రదర్శించి అందరిని అలరించారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ బిజెపి కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల పోరాటం పన్నెండు వందల పైన అమరుల త్యాగ ఫలం పార్లమెంట్‌లో బిజెపి సుష్మా స్వరాజ్ తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టి ప్రత్యేక తెలంగాణకు సంపూర్ణ మద్ధతు ప్రకటించిన తరుణంలో ఇలా తెలంగాణ ప్రజల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం అవతరించిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తలెఇపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సెలర్ రేగుల సంతోష్ బాబు, రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కోల కృష్ణ స్వామి, గుడిసె మనోజ్, వి.రాధిక, రాజ్‌కుమార్, వివేక్ రెడ్డి, బిళ్ల కృష్ణ, రాజశేఖర్ గౌడ్, నామాల శేఖర్, అశోక్, రంజిత్ రెడ్డి, వెంకటేష్, చందనం సత్యనారాయణ, బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

## చందుర్తిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. 2001-2002 విద్యా సంవత్సరపు పూర్వ విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. 22 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను పూర్వ విద్యార్థులు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సుధాకర్, సాంబశివ రావు, విజయ సేనా రెడ్డి, రఘుపతి రావు, శ్రీనివాస్, లక్ష్మినారాయణ, అంజయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## చందుర్తిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలంలో ఆదివారం తెలంగాణ అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలలో జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు. మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, సింగిల్ విండో కార్యాలయం, పలు రాజకీయ పార్టీల వారు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, జడ్పిటిసి నాగం కుమార్, తహాశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ప్రదీప్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబుర,ఆలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన సందర్భాన్ని పురస్కరించుకొని ఒకరికొకరు కేక్‌ను తినిపించుకున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళా సాకారమైందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, నేరెళ్ల నరసింగం, మచ్చ శ్రీనివాస్, మోర లక్ష్మిరాజం, పరుశరాములు, గుగ్గిళ్ల శ్రీకాంత్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మునిగల రాజు, చెన్నమనేని ప్రశాంత్, పెద్దూరు తిరుపతి, బైరి రమేష్, ఏగర్లు ప్రశాంత్, చోటు, మిరాల శ్రీనివాస్ యాదవ్, మల్లేశం, భరత్, సుద్దాల శ్రీనివాస్, బాలు, హమీద్, సామల గణేష్, సామల రమేష్, రాపల్లి ఆనందం, బాలసాని శ్రీనివాస్, మండల నాయకులు తదితరులున్నారు.

## ఫ్యాక్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



సిరిసిల్ల, నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఫ్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్‌లు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా రైతులకు ప్రజలకు, ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్‌లు ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి, బొంగరపు శ్రీనివాస్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్లు, ఫ్యాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కి స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ సిరిసిల్లకు వస్తున్న నేపథ్యంలో తంగళ్ళపల్లి మండల బిజెపి నేతలు మండల పార్టీ కార్యాలయం వద్ద బండి సంజయ్‌కు ఆదివారం సాయంత్రం స్వాగతం పలికి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ మరోసారి భారీ మెజారిటీతో గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు, మండల నాయకులు ఇటిక్యాల రాజు, ఇటిక్యాల మహేందర్, కాలి చరణ్, జంగం కిషన్, శ్రీనివాస్, మండల నాయకులు తదితరులున్నారు.

# అమరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా పాలన

– కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ అమరుల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రజా పాలన సాగుతుందని అన్నారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన నిర్వహిస్తుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమరుల ఆశయాలను పక్కన పెట్టి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేసిందని ఈ సందర్భంగా ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనతో అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని, సంక్షేమ ఫలాలు గడపగడపకు చేరుతున్నాయని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, నేరెళ్ల నరసింగం, మచ్చ శ్రీనివాస్, మోర లక్ష్మిరాజం, పరశురాములు, గుగ్గిళ్ల శ్రీకాంత్, సత్తు శ్రీనివాస రెడ్డి, మునిగల రాజు, చెన్నమనేని ప్రశాంత్, పెద్దూరు తిరుపతి, బైరి రమేష్, ఏగుర్ల ప్రశాంత్, చోటు, మిరాల శ్రీనివాస్ యాదవ్, మల్లేశం, భరత్, సుద్దాల శ్రీనివాస్, బాలు, హమీద్, సామల గణేష్,సామల రమేష్, రాపల్లి ఆనందం, బాలసాని శ్రీనివాస్, మండల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## మూడపల్లిలో అక్రమ ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మూడపల్లి గ్రామ బస్టాండ్ ప్రాంతంలోని కల్వర్టు (ఒర్రెలో) అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని మూడపల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రెండు రోజుల క్రితం మూడపల్లి, నర్సింగాపూర్ గ్రామస్తులు ఇన్‌చార్జి ఎంపిడిఓ బండి ప్రదీప్‌కు అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేశారు. గ్రామంలో బస్టాండ్ ప్రాంతంలో లస్మయ్య అనే వ్యక్తి వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారి పక్కన కల్వర్టు (ఒర్రెలో) ఇంటి నిర్మాణాన్ని చేపట్టడంతో వరద నీటికి నర్సింగాపూర్ వెళ్లే రోడ్డు కోతకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. వెంటనే అధికారులు ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని రెండు గ్రామాలకు చెందిన 25 మందికి పైగా ఇన్‌ఛార్జి ఎంపిడిఓకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బానాల మల్లారెడ్డి, రమేష్ గౌడ్, మల్లేశం, బాపు రెడ్డి, రాములు, లచ్చవ్వ, లత తదితరులు ఉన్నారు. ఏది ఏమైనా ఇంటి నిర్మాణం వివాదానికి తెరలేపింది.

## చందుర్తిలో అనుమానాస్పద స్థితిలో వలస కూలీ మృతి

చందుర్తి, ప్రభాతవార్త.



భవనంపైన పడుకున్న వలస కూలీ తెల్లవారే సరికి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తుల, పోలీసు కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా గుడివాకు చెందిన నాయక్ రసూల్ (36) అనే వ్యక్తి ఉపాధి కోసం పది రోజుల క్రితం చందుర్తి మండల కేంద్రంలో ఉంటున్న తన మేనబావ వద్దకు పని కోసం వచ్చాడు. రోజు లాగానే భవనంపై పడుకున్నాడు. ఆదివారం ఉదయం 8గంటలు దాటిన లేచి రాకపోవంతో భవనంపైకి ఎక్కి చూడగా చెవుల్లో నుంచి రక్తం వచ్చి చనిపోయి ఉన్నాడని తన మేన బావ హుస్సేన్ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్‌లు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం చెప్యాల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 2005-06 సంవత్సరం బ్యాచ్,విద్యార్థులు సోమవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గుర్తు తెచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, రుక్మిణి, సునీతఫూన్సీ, వసంతరావు, కవితరాణి, దేవరాజం, తులసి రామ్‌లక్ష్మిరాజం, నరేష్,2005-06 బ్యాచ్,విద్యార్థులు మహేష్, తిరుపతిరెడ్డి, సతీష్, గంగాధర్,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి ఆద్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో1200మంది విద్యార్థులు యువకుల అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ నరసయ్య, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు : జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్





**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ సాధారణ ప్రజలలో భరోసా కల్పిస్తూ స్నేహపూర్వక పోలీసుగా చేస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తున్నామని అన్నారు. అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పని చేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలను బాధ్యతతో అందిసస్తూ పోలీస్ శాఖకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వినోద్‌కుమార్, డిఎస్పీ రవీంద్రకుమార్, ఆర్ఐలు జానీమియా, రామకృష్ణ, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జాతీయ పతకావిష్కరణ చేసిన అదనపు కలెక్టర్ దివాకర్



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
అవతరణ దినోత్సవ సందర్భంగా ఆదివారం జాతీయ పతకావిష్కరణ దివాకర్ టిఎస్ అడిషనల్ కలెక్టర్, పర్సన్ ఇంచార్జీ జిల్లా గ్రంథాలయ సంస్థ జగిత్యాల జాతీయ పతాక ఆవిష్కరణ చేసినారు. అధిక సంఖ్యలో పాఠకులు వివిధ పోటీ పరీక్షలకు గ్రూప్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పదేళ్ల ఉత్సవాలు...

### జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ అనురాగ్ జయంతి

### అమరవీరుల స్థూపం వద్ద నివాళులు

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 02, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా జరిగాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు పాతబస్టాండ్‌లోని అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ అనురాగ్ జయంతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం ఎందరో మహనుబావుల ప్రాణ త్యాగాల పలితంగా దశాబ్దాల కల నెరవేరిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాదించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ పది వసంతాలు పూర్తి చేసుకుని 11వ వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర ఆవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బాగా పనిచేసి విజయవంతంగా పూర్తి చేసిన ఉద్యోగులు, అధికారులు, పోలీస్ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగిస్తూ మన రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరారు. నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపర్చడంలో తమవంతు సహకారం అందిస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా



ప్రతినిదులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జడ్పీ సిఈఓ ఉమారాణి, సిరిసిల్ల, వేములవాడ ఆర్‌డిఓలు రమేష్, రాజేశ్వర్, ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, మున్సిపల్ కమిషనర్ లావణ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.





## ముత్తారంలో గాలి వాన బీభత్సవం

### - మూడు చోట్ల పిడుగులు



**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలంలో ఆదివారం సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. ముత్తారం మండలంలోని సర్వారం, అడవీ శ్రీరాంపూర్, ముత్తారం గ్రామాల్లో ఇండ్ల సమీపాన గల చెట్లపై పిడుగు వడటంతో ప్రజలు భయంబ్రాంతులకు గురయ్యారు. సర్వారం గ్రామానికి చెందిన గౌడ కాని మొగిలి ఇంటి సమీపంలోని టేకు చెట్టుపై పిడుగు పడింది. ముత్తారం మండల కేంద్రంలో పెయ్యల సారయ్య ఇంటి పక్క ఉన్న తాటిచెట్టుపై పిడుగు పడి మంటలు చెలరేగాయి. అడవీ శ్రీరాంపూర్‌లో శీలం రాజయ్య ఇంటి పక్కన ఉన్న కొబ్బరి చెట్టుపై పిడుగు పడి మంటుల చెలరేగాయి. పిడుగు పాటుతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు.

## ట్రాన్స్‌కో ఏఈడికి ఉత్తమ అవార్డు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
సుల్తానాబాద్‌లో విద్యుత్ శాఖ ఏడిఈగా పని చేస్తున్న కె.వెంకటేశ్వర్లు డ్యూటీలో ప్రతిభ కనబరిచి సేవలు అందించినందుకు టిజిఎన్‌పిడిసిఎల్ సంస్థలో మొదటి ర్యాంక్ అవార్డును సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కార్పొరేట్ ఆఫీస్ వరంగల్‌లో అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, బంధువులు, మిత్రులు, శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఏడిఈ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## అచీవర్స్ పాఠశాలలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ పాఠశాలలో ఆదివారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.పల్లవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపన్యాసాలు, పాటలు, నృత్యాలతో హోరెత్తించారు. అనంతరం సీహెచ్.వెంకటేశ్వర్లు, పల్లవి మాట్లాడుతూ.. తెలంగాణ ఔన్నత్యాన్ని, విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా వేసవి శిక్షణ శిబిరంలో కరాటే, డాన్సులతో శిక్షణ పొందిన విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, కరాటే బెల్టులు ప్రధానం చేశారు.



## 200 కట్టల పశుగ్రాసం దగ్ధం

### మంటలు ఆర్పిన ఫైర్ ఇంజన్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
సుల్తానాబాద్ పట్టణంలోని జవహార్ నగర్‌లో నరహరి నరసయ్యకు చెందిన గడ్డి పశువుల కోసం నిల్వ ఉంచిన పశుగ్రాసం దాదాపు 200 కట్టల గడ్డి ప్రమాదశాత్తు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది. వెంటనే ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయగా, ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. చుట్టూ పక్కల ఇండ్లు ఉన్నప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.